TGTEL/25/A3603

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

PUBLISHED FROM HYDERABAD AND VIJAYAWADA

హైదరాబాద్ సంపుటి: 01 సంచిక : 228 ఆదివారం, జులై 05, 2026 పేజీలు :8 వెల.1/-




## ఇంధన సంక్షోభాన్ని భారత్ విజయవంతంగా ఎదుర్కొంది: ప్రధాని మోదీ



జైపూర్: పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఏర్పడిన ఇంధన సంక్షోభాన్ని భారత్ విజయవంతంగా ఎదుర్కొందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ప్రభుత్వ విధానాలు, ఇంధన దిగుమతుల్లో వైవిధ్యం పాటించడం, బలమైన ద్వైపాక్షిక సంబంధాలతో సంక్షోభం నుంచి తక్కువ భారంతో బయటపడ్డామన్నారు. రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లా పచ్‌పద్రాలో.. దేశంలోనే తొలి గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ–పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించారు. దాంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ..“పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభానికి ముందు భారత్ 25–26 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకుంది. సంక్షోభ సమయంలో ఆ సంఖ్యను 40కి పైగా దేశాలకు పెంచాం. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు పెరగడంతో ఏప్రిల్ నుంచి జూన్ వరకు చమురు కంపెనీలకు రూ.75 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. ఆ భారాన్ని ప్రభుత్వమే భరించింది. ప్రజలపై భారం పడకుండా లీటరుకు రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాం. ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద రిఫైనింగ్ సామర్థ్యం గల దేశంగా భారత్ ఎదిగింది. భారత్ విఫలమవుతుందని కొందరు విష ప్రచారం చేశారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలూ జరిగాయి. కానీ అవేమి ఫలించలేదు. భారత్ విఫలమవుతుందని ఆశించిన వారు ఇప్పుడు తీవ్ర నిరాశలో ఉన్నారు. భాజపా ప్రభుత్వాలు కేవలం శంకుస్థాపనలు చేసి వదిలేయవు. పనులు పూర్తయ్యే వరకు నిరంతరం కృషి చేస్తాయి.” అని పేర్కొన్నారు.

## కేసీఆర్‌కు 1000 ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా వచ్చింది?: రేవంత్‌రెడ్డి

మిడ్జిల్: ఆనాడు మిడ్జిల్ మండల ప్రజలు నాటిన మొక్క ఇవాళ మహా వృక్షమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తొలిసారిగా 2006 జులై 4న మిడ్జిల్ ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేసుకున్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో సీఎం మాట్లాడారు. తన రాజకీయ ప్రయాణంలో కీలకమైన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

“ మిడ్జిల్, కల్వకుర్తి ప్రాంతాలకు గతంలోనూ గొప్ప గొప్ప నాయకులు ఉండేవారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎంగా చేసిన బూర్గుల రామకృష్ణారావు మహబూబ్‌నగర్ బిడ్డే. ఎంపీగా, కేంద్రమంత్రిగా దేశానికి సేవలందించిన జైపాల్‌రెడ్డి ఈ జిల్లా బిడ్డే. 2006లో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను ఇక్కడి ప్రజలు అక్కున చేర్చుకున్నారు. నాది ఈ నియోజకవర్గం కాకపోయినా.. నమ్మకంతో గెలిపించారు. మీరు నాపై పెట్టిన నమ్మకమే.. ఇవాళ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది.

మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మండలాలు 2006లో డార్క్ మండలాలుగా ఉండేవి. నా రాజకీయ జీవితంలో కీలకమైన మిడ్జిల్ మండలానికి ఏదైనా చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ మండలాన్ని దత్తత తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నా. నేను ఏనాడూ పదవి, అధికారాన్ని దుర్వినియోగం చేయలేదు. వందేళ్లుగా కులగణన జరగలేదు. రాష్ట్రంలో కులగణన చేపట్టి దేశానికే దిక్సూచిగా నిలిచాం. దొర దురహంకారాన్ని మరోసారి బొందపెట్టాల్సిన అవసరం ఉంది.

తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ అన్నను దొర గడీ ముందు గంటల కొద్దీ నిలబెట్టారు. రాష్ట్రంలో పదేళ్లపాటు పేదలకు సొంతింటి కల నెరవేరలేదు. ఈ ప్రభుత్వం గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల



కలను సాకారం చేస్తోంది. రూ.70వేల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని రూ.8.50 లక్షల కోట్ల అప్పుల స్థాయికి దిగజార్చారు. కేసీఆర్ ఏ గ్రామంలోనైనా డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారా? మూడెకరాల భూమి ఇచ్చారా? కోటి ఎకరాలకు నీరు ఇచ్చారా?ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? ఇసుక దోపిడీకి అడ్డువచ్చిన నేరెళ్ల దళితులను లారీలతో తొక్కించారు. పదేళ్లు తన కుటుంబానికి, బంధువులకు తప్ప.. ఎవరికైనా ఉద్యోగాలు, పదవులు వచ్చాయా? కేసీఆర్ కుటుంబం దోపిడీలు, దొంగతనాలు మళ్లీ మొదలు కావడానికి ప్రజాపాలన పోవాలా? కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా వచ్చింది? కేటీఆర్, కవిత, హరీశ్‌రావుకు రూ.వేల కోట్ల విలువైన భూములు, ఫామ్‌హౌస్‌లు ఎక్కడి నుంచి వచ్చాయి?” అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క



నిజామాబాద్, జూలై 04( : నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం వెంగల్ పాడ్, తిర్మన్ పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శనివారం జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శంకుస్థాపనలు చేశారు. రాంపూర్ తండా నుండి వెంగల్ పాడ్ తండా వరకు రూ.5.48 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న బీ.టీ రోడ్డు నిర్మాణానికి, అలాగే కే.కే తండా నుండి మెగ్యానాయక్ తండా వరకు రూ. 2.94 కోట్ల వ్యయంతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం తిర్మన్ పల్లిలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో అదనపు సదుపాయాల కల్పనలో భాగంగా నూతనంగా నిర్మించిన వసతి గృహ భవన సముదాయం, కిచెన్ డైనింగ్ హాల్ లను లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి మంత్రితో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మారుమూల గిరిజన తండాలు, గ్రామాలలో అభివృద్ధి పనులలో పాల్గొనడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. పిల్లలు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయిలో రాణించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని అన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా రూరల్ నియోజకవర్గంలో గిరిజన తండాలు, ట్రైబల్ వెల్ఫేర్ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. కాగా, ఏకధాటిగా వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా స్థానిక ప్రజలు, గిరిజనులు మంత్రికి ఘన స్వాగతం పలికి, ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



కళాశాల విద్యార్థినులతో కలిసి సంప్రదాయ గిరిజన నృత్యంలో మంత్రి పాల్గొన్నారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మహిళా సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగ రావు, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, తిర్మన్ పల్లి సర్పంచ్ చింతల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువులారా జాగోరే సర్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోంది

### కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందిఇదే జరిగితే తెలంగాణలో హిందువులే మైనారిటీలయ్యే ప్రమాదంఅధికారులకు ప్రభుత్వం సహకరించడం లేదు,మజ్లిస్ తో కుమ్మక్కై కాంగ్రెస్ హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోంది.కష్టపడి పనిచేసి క్షేత్రస్థాయి నుండి ఎదిగే లీడర్ ను సమాజం గౌరవిస్తుంది20 ఏళ్ల రేవంత్ రాజకీయ జీవితానికి శుభాకాంక్షలు.6 గ్యారంటీలను అమలు చేయాలని కోరుతున్నా.అప్పులు, అవినీతి, అక్రమాలు తప్ప చేసిందేమీ లేదుకేంద్ర నిధులతోనే తెలంగాణలో అభివృద్ధికాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు చేసింది శూన్యం.రెండు పార్టీలు కలిసి రూ.10 లక్షల అప్పు చేసి జనంపై భారం మోపారుతెలంగాణను శ్రీలంక, పాకిస్తాన్ లా మార్చే ప్రమాదంగ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం 14, 15 ఆర్థిక సంఘం నిధులిస్తే జీతాలిస్తూ డైవర్ట్ చేస్తున్నారు.అప్పుల ఊబి నుండి బయటకు రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిందేవీబీజీ రామ్ జీ పథకంతో పనిదినాలు పెంచి ఆస్తులు సృష్టించడం తప్పా,దీనిపై కోర్టుకు వెళ్లడం ఏందిమోదీకి మంచి పేరొస్తే ఓర్వలేరా?కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్:వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రిరాష్ట్ర ప్రభుత్వం “సర్” ను ఉపయోగించుకుని హిందువల ఓట్లను తొలగించేందుకు పెద్ద ఎత్తున కుట్ర చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు.

## ప్ర రా బి నేటిమాట..

“తాత్కాలిక కష్టాలు భరిస్తూ... తాత్కాలిక సుఖాలను పక్కకి పెడితే, జీవితంలో శాశ్వత సుఖాలను అనుభవించవచ్చు .”

“ఎవరి సమస్యలకు పరిష్కారం వారి వద్దనే ఉంటుంది. ఇతరుల వద్ద కేవలం సలహాలే ఉంటాయి.”

“కరువు”లో ఉన్నానని “అరువు” తీసుకుంటే... ఆ “అరువు” రేపు నీకు “బరువు” అయితే, జీవితం కన్నీళ్ల “చెరువు” అవుతుంది.

అందుకే “ఆడంబరాలకు” పోకుండా ఉన్నదానితో “ఆనందంగా” జీవించు.

- ప్రమీల రాణి బి

## పబ్బతి అంజనేయ స్వామి ఆలయంలో సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు

నాగర్ కర్నూలు: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శనివారం నాగర్కర్నూల్ జిల్లా ఉరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 10 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఉరుకొండపేట గ్రామంలో కోలాహలం నెలకొంది.

రాజకీయ ప్రస్థానంలో జెడ్పీటీసీగా ఎన్నికైన 20 ఏళ్ల నాటి మరిచిపోలేని అనుభూతితో గ్రామంలో అడుగుపెట్టిన ముఖ్యమంత్రి కి ఆత్మీయులు, ఆనాటి పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆనాటి సహచరులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.





ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశంలో అలనాటి తోటి సహచరులను అప్యాయంగా పలకరిస్తూ ఒక్కొక్కరితో కరచాలనం చేస్తూ వారి బాగోగులు అడుగుతూ ముఖ్యమంత్రి గారు గత అనుభవనాలను నెమరువేసుకున్నారు. కొందరు 20 ఏళ్ల కిందట దిగిన ఫోటోలను చూపిస్తూ పాత అనుభవాలను గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, , ఎంపీలు మల్లు రవి, , వేం నరేందర్ రెడ్డి, , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

ఆదివారం, జులై 05, 2026

## కాళ్ల బేరానికి పాకిస్తాన్

అనధికార సమావేశాలు జరగడం కొత్తేమీ కాదు. కానీ ఒక్కసారిగా పాక్ భారత్‌ల మధ్య ఒక సంవత్సర కాలంలో 6 సార్లు ఈ సమావేశాలు జరగడం, భారత తరఫున మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ ముకుంద నరవానే, మాజీ దౌత్యవేత్త రుచి ఘనశ్యామ్, బిజెపి నాయకులు రామ్‌మాధవ్ పేర్లు ప్రస్తావించబడ్డాయి. పాకిస్తాన్ తరఫున రహమాన్, సజ్జయిడ్ హైదర్ ఖాన్, పూర్వ ఐఎస్ఐ నేతలు తదితరుల పేర్లు మీడియాలో వచ్చాయి. ట్రాక్ 1.5, ట్రాక్ –2 దౌత్యం అధికారిక ప్రభుత్వ చర్చలుకావు. మాజీ దౌత్యవేత్తలు, రిటైర్డ్ సైనికాధికారులు, వ్యూహాత్మక వ్యవహారాల నిపుణులు, థింక్ ట్యాంక్‌ల ప్రతినిధులు పాల్గొని పరస్పర అభిప్రాయాలు పంచుకునే వేదికగా వీటిని భావిస్తారు. ప్రపంచంలోని అనేక సంక్షోభ ప్రాంతాల్లో ఇలాంటి చర్చలు గతంలో కూడా జరిగాయి. గత ఏడాది జులైలో లండన్‌లో జరిగిన ఐఐఎస్ఎస్ ట్రాక్ –1.5 సమావేశంతో ఈ శ్రేణి చర్చలు మళ్లీ వార్తల్లోకి వచ్చాయి. భారత్– పాకిస్తాన్ సంబంధాలు గత ఏడు దశాబ్దాలుగా యుద్ధాలు, ఉగ్రవాద దాడులు, సరిహద్దు ఉద్రిక్తతలు, దౌత్య వివాదాలతో సాగుతున్నాయి. ముఖ్యంగా పుల్వామా దాడి అనంతరం ఇరుదేశాల మధ్య అధికారిక దౌత్యచర్చలు దాదాపు నిలిచిపోయాయి. ఉగ్రవాదం, చర్చలు రెండూ కలిసి సాగవు అనే విధానాన్ని భారత్ పదేపదే ప్రకటించింది. అయితే ఇటీవలి ఏడాది కాలంలో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. లండన్‌కు చెందిన అంతర్జాతీయ వ్యూహాత్మక పరిశోధనా సంస్థ ఐఐఎస్ఎస్ నిర్వహించిన సమావేశాలు లేదా దాని సదస్సుల సందర్భంగా భారత్ –పాకిస్తాన్ ప్రతినిధుల మధ్య ట్రాక్–1.5, ట్రాక్ –2 స్థాయి అనధికారిక చర్చలు జరిగినట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ పరిణామం దౌత్య, రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఇవన్నీ బిజెపి పూర్వ ప్రధాన కార్యదర్శి, ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు రామ్‌మాధవ్, ఆర్ఎస్ఎస్ నాయకులు దత్తాత్రేయ హోస బోలె అమెరికా, యూరోప్ పర్యటనల తరువాత మరింతగా బలం పుంజుకొన్నాయి. దత్తాత్రేయ హోస బోలె ఇటీవల పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో, భారత్ పాక్‌ల మధ్య సామాజిక, సాంస్కృతిక రంగాలలో ప్రజల మధ్య చర్చలు కొనసాగాలని తెలిపారు. దీన్ని ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ సంచాలక మోహన్ భగవత్ కూడా సమర్థిస్తూ ప్రకటన చేశారు. పాక్‌పట్ల మొదటి నుండి వ్యతిరేకంగా ఉండే ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు, ఒక్కసారిగా తమ పద్ధతి మార్చుకొని, పాక్‌పట్ల మెతక వైఖరితో వ్యవహరించడంలో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి ఉందనే ప్రచారం జరుగుతుంది. ఆపరేషన్ సిందూర్ తరువాత అమెరికా వైఖరి పూర్తిగా పాక్‌కు అనుకూలంగా ఉండడం, యుద్ధాన్ని మేమే ఆపామని ట్రంప్ ప్రకటించడం, ఆ తరువాతి వ్యాపార ఒప్పందం సంఘటనలు అన్నీ ఈ వాదనకు బలం ఇస్తున్నాయి. ఇరాన్ అమెరికా యుద్ధ విరామంలో కూడా పాక్ చురుకుగా పాల్గొనడంతో, అమెరికా పూర్తిగా పాక్‌కు అనుకూలంగా, భారత్‌పై ఒత్తిడి తెస్తుందా అనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ అనధికార సమావేశాలు జరగడం కొత్తేమీ కాదు. కానీ ఒక్కసారిగా పాక్ భారత్‌ల మధ్య ఒక సంవత్సర కాలంలో 6 సార్లు ఈ సమావేశాలు జరగడం, భారత తరఫున మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ ముకుంద నరవానే, మాజీ దౌత్యవేత్త రుచి ఘనశ్యామ్, బిజెపి నాయకులు రామ్‌మాధవ్ పేర్లు ప్రస్తావించబడ్డాయి. పాకిస్తాన్ తరఫున రహమాన్, సజ్జయిడ్ హైదర్ ఖాన్, పూర్వ ఐఎస్ఐ నేతలు తదితరుల పేర్లు మీడియాలో వచ్చాయి. ట్రాక్ 1.5, ట్రాక్ –2 దౌత్యం అధికారిక ప్రభుత్వ చర్చలుకావు. మాజీ దౌత్యవేత్తలు, రిటైర్డ్ సైనికాధికారులు, వ్యూహాత్మక వ్యవహారాల నిపుణులు, థింక్ ట్యాంక్‌ల ప్రతినిధులు పాల్గొని పరస్పర అభిప్రాయాలు పంచుకునే వేదికగా వీటిని భావిస్తారు. ప్రపంచంలోని అనేక సంక్షోభ ప్రాంతాల్లో ఇలాంటి చర్చలు గతంలో కూడా జరిగాయి. గత ఏడాది జులైలో లండన్‌లో జరిగిన ఐఐఎస్ఎస్ ట్రాక్ –1.5 సమావేశంతో ఈ శ్రేణి చర్చలు మళ్లీ వార్తల్లోకి వచ్చాయి. భారత, పాకిస్తాన్ మాజీ దౌత్యవేత్తలు, భద్రతా నిపుణులు, వ్యూహకర్తలు ఇందులో పాల్గొన్నట్లు మీడియా నివేదించింది. ఆ తరువాత అక్టోబర్‌లో ఒమన్‌లోని మస్కట్‌లో జరిగిన దక్షిణ ఆసియా రక్షణ సంవేశం సందర్భంగా మరో ట్రాక్ –1.5 సమావేశం జరిగినట్లు సమాచారం వెలువడింది. ఈ సమావేశంలో కూడా ఇరు దేశాల మాజీ అధికారులు, వ్యూహాత్మక నిపుణులు పాల్గొన్నట్లు కథనాలు పేర్కొన్నాయి. డిసెంబర్‌లో థాయ్‌లాండ్‌లో మరో ట్రాక్ 2 సమావేశం జరిగింది. ఇది ఎమోా కార్యక్రమం కాకపోయినా, భారత్–పాక్ మధ్య అనధికారిక సంభాషణల శ్రేణిలో భాగంగా ప్రస్తావించబడింది. ఇందులో మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ దౌత్యవేత్తలు, విద్యావేత్తలు పాల్గొన్నట్లు నివేదికలు వచ్చాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఖతార్ రాజధాని దోహాలో మరో ట్రాక్ –2 సమావేశం జరిగింది. బ్రిటన్‌కు చెందిన ఒక థింక్‌ట్యాంక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కూడా ఇరుదేశాలకు చెందిన మాజీ దౌత్యవేత్తలు, వ్యూహాత్మక నిపుణులు పాల్గొన్నట్లు సమాచారం వెలువడింది. అత్యంత చర్చనీయాంశమైన సమావేశం జూన్‌లో శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన సందర్భంగా వెలుగులోకి వచ్చింది. ఈ సదస్సు పక్కన భారత్–పాకిస్తాన్ ప్రతినిధుల మధ్య అనధికారిక చర్చలు జరిగినట్లు పలు మీడియా సంస్థలు పేర్కొన్నాయి. కొంత మంది భారత, పాకిస్తాన్ ప్రముఖుల పేర్లు మీడియాలో ప్రస్తావించబడ్డాయి. అయితే వారిలో కొందరు తాము పాల్గొనడాన్ని బహిరంగంగా ఖండించగా, ఎమోా కూడా పూర్తి పాల్గొనేవారి జాబితాను విడుదల చేయలేదు. ఈ సమావేశాలపై వార్తలు వెలువడిన తర్వాత భారత ప్రభుత్వం స్పందిస్తూ, ఇవి ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు కావని, ప్రభుత్వం తరఫున ఎలాంటి భాగస్వామ్యం లేదని స్పష్టం చేసింది. దీంతో ఈ చర్చలు పూర్తిగా స్వతంత్ర స్థాయిలో జరిగాయా లేక విధాన చర్చలకు అనుబంధ వేదికలుగా పని చేస్తున్నాయా అనే అంశంపై చర్చ మొదలైంది. ఈ పరిణామాల మధ్య ఆర్ఎస్ఎస్ నాయకుడు దత్తాత్రేయ హోసబలే పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**- ఎడిటర్**

# అంతులేని అమరనాథుడి కథ

శ్రీనగర్ జూలై 4, (న్యూస్ పల్స్) మనదేశంలో స్వయంభు శైవ క్షేత్రాలు చాలానే ఉన్నాయి. ఇక్కడ శివుడిని రకరకాల పేర్లతో భక్తులు పిలుస్తారు. ఇక్కడ ఏర్పడిన శివలింగాల వెనుక వందల సంవత్సరాల చరిత్ర ఉంది. వీటి స్థల పురాణాలు కూడా అద్భుతంగా ఉంటాయి. ప్రతి స్థల పురాణానికి బలమైన నేపథ్యం ఉంటుంది. శివుడు అభిషేక ప్రియుడు కాబట్టి.. ఆయా క్షేత్రాలలో కైలాస వాసుడికి ఘనమైన పూజలు జరుగుతుంటాయి.శైవ క్షేత్రాలలో శివుడు స్థిరమైన రూపంతో కలిగి ఉంటాడు. కానీ మనదేశంలో జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలోని అమర్నాథ్ ప్రాంతంలో మాత్రం శివుడి రూపం కేవలం కొద్దిరోజులు మాత్రమే ఉంటుంది. వర్షాకాలం సీజన్ పరమైన తర్వాత అమర్నాథ్ ప్రాంతంలో శివుడి లింగం ఏర్పడుతూ ఉంటుంది. అది కూడా అత్యంత సహజంగా ఉంటుంది.. జమ్ము కాశ్మీర్ ప్రాంతంలో కైలాస క్షేత్రం ఉందని.. అక్కడ శివుడు ధ్యానముద్రలో ఉంటాడని.. ఆ క్షేత్రానికి వెళ్లడం సాధ్యం కాదని.. ఇప్పటికే అనేక పర్యాయాలు చాలామంది ప్రయత్నించినప్పటికీ కఠినమైన వాతావరణం వల్ల వెనక్కి తిరిగి వచ్చారని వార్తలు ప్రాచుర్యంలో ఉన్నాయి.ఇప్పటికీ మంచు రూపంలో శివలింగం ఏర్పడే విధానం ఒక మిస్టరీగానే ఉంటుంది. జమ్ము కాశ్మీర్లోని అమర్నాథ్ గుహ ప్రాంతంలో ఈ శివలింగం

### పౌర్ణమికి పెరుగుతుంది.. అమావాస్యకు తగ్గుతుంది..

ఏర్పడుతూ ఉంటుంది. ఇక్కడి అమర్నాథ్ గుహ సముద్రమట్టానికి నాలుగు వేల మీటర్ల ఎత్తులో ఉంటుంది. ఏ గుహ పైకప్పు భాగం దృఢంగా ఉంటుంది. ఈ భాగంలో సున్నపురాయి.. జిప్సం వంటి శిలలు ఉంటాయి. హిమాలయ ప్రాంతాల్లో ప్రవహించే నదులు.. కొండల ప్రాంతంలో ఉన్న మంచు కరిగిపోతున్నప్పుడు.. ఆ నీరు మొత్తం బండరాళ్ల పగుళ్ల మీదుగా గుహలోకి వెళ్తూ ఉంటుంది. అది కాస్త చుక్కలు చుక్కలుగా కారి.. శివుడి లింగం మాదిరిగా ఏర్పడుతూ ఉంటుంది.అమర్నాథ్ గుహలో ఉష్ణోగ్రతలు అత్యంత తక్కువగా ఉంటాయి.. ఇవి మైనస్ డిగ్రీలలో ఉంటాయి. అక్కడ నీటి బిందువులు పడగానే.. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రత వల్ల వెంటనే గడ్డ మాదిరిగా మారిపోతాయి.ఇలా చుక్కలు చుక్కలుగా పడిన మంచు బిందువులు ఒకదానిపై ఒకటి వేరుకొని పోతూ ఉంటాయి. అలా పైకి లింగం మాదిరిగా ఎదుగుతూ ఉంటాయి. ఈ ప్రక్రియ కొద్ది రోజులపాటు జరుగుతూ ఉంటుంది. ఫలితంగా అది ఒక మంచు స్థంభం మాదిరిగా మారిపోతుంది. అది చూసేందుకు శివలింగంలాగా కనిపిస్తూ ఉంటుంది.శివలింగం



కాలాలకు అనుగుణంగా పెరుగుతుంది. అదే సమయంలో తగ్గిపోతూ ఉంటుంది. సరిగ్గా మే నెల నుంచి ఆగస్టు కాలం వరకు శివలింగం స్పష్టంగా కనిపిస్తూ ఉంటుంది. పౌర్ణమి రోజుకు మరింత పెద్దదిగా మారుతుంది. అమావాస్య సమయంలో ఆ పరిమాణం తగ్గుతూ ఉంటుంది. అయితే ఆ మంచు శివలింగం పక్కనే చిన్న చిన్న రూపాలు కూడా ఏర్పడుతూ ఉంటాయి. వాటిని పార్వతి, వినాయకుడు, భైరవుడు అని భక్తులు భావిస్తూ ఉంటారు. ఆగస్టు నెల తర్వాత అమర్నాథ్ యాత్ర ముగిసిపోతుంది. అప్పటికి శివలింగం క్రమంగా మాయమవుతుంది. అయితే వేలాదిమంది భక్తులు ఒకేసారి గుహలోకి వచ్చినప్పుడు వారి శరీరాల నుంచి వేడి వస్తుంది. ఫలితంగా మంచు కరిగిపోతుంది.

# రాజకీయాల్లో క్లాసిక్ 'సిండ్రోమ్'

హైదరాబాద్, జూలై 4, (న్యూస్ పల్స్) ఎన్నికల ఓటమి అనేది ఎంతటి అగ్రనేతలకైనా ఐదేళ్ల పాటు కమ్మేసిన అధికార అహాన్ని దించి, ఒకేసారి కళ్లు తెరిపిస్తుందనేది అక్షరాలా నిజం. నిన్నటివరకు ముఖ్యమంత్రులుగా, పవర్‌ఫుల్ మంత్రులుగా చక్రం తిప్పిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తుతం ఒకే విధమైన పశ్చాత్తాప ప్రకటనలు చేయడం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తాము అధికారంలో ఉన్నప్పుడు పార్టీని, తమను నమ్ముకుని జెండాలు మోసిన గ్రౌండ్ లెవెల్ కార్యకర్తలను తీవ్రంగా నిర్లక్ష్యం చేశామని, వారిని కలవకుండా దూరం పెట్టామని ఇద్దరు నేతలూ బహిరంగంగానే అంగీకరిస్తున్నారు. మళ్లీ మమ్మల్ని గెలిపించండి.. భవిష్యత్తులో అన్నీ మీ చేతుల మీదుగానే చేయిస్తాం.. మీరే మా సర్వస్వం అంటూ తాడేపల్లి, తెలంగాణ భవన్ వేదికలుగా క్యాడర్‌కు నరికొత్త హామీలు ఇస్తున్నారు.రాజకీయాల్లో ఇదొక క్లాసిక్ 'సిండ్రోమ్'. అధికారం చేతిలో ఉన్నప్పుడు ఇటు జగన్ మోహన్ రెడ్డి కి కేవలం తన కోటరీ నేతలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులే సర్వస్వంగా కనిపించారని పార్టీ నేతలు అంటూంటారు. అటు కేటీఆర్, కేసీఆర్ కూడా ప్రగతి భవన్ దాటి కార్యకర్తల గోడు వినే తీరిక లేకపోయింది. నాడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు చేసిన అరాచకాలు, అవినీతిని గ్రౌండ్ లెవెల్ కార్యకర్తలు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్దామన్నా కనీసం అపాయింట్‌మెంట్ దొరకని పరిస్థితి ఉండేది. కానీ, ఎప్పుడైతే జనం ఈ రెండు పార్టీలకూ ప్రతిపక్ష హోదా ఇచ్చి కూర్చోబెట్టారో.. అప్పుడు వీరికి మళ్లీ కార్యకర్త ' అనే దేవుడు గుర్తొచ్చాడు. కేటీఆర్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు పెడుతూ కార్యకర్తలను నిర్లక్ష్యం చేశామని..మరోసారి అలా జరగనివ్వబోమని అంటున్నారు. జగన్ మోహన్ రెడ్డి కూడా నేరుగా ఇదే మాట చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా కార్యకర్తలను ట్రీట్ చేయడం అనేది అన్ని రాజకీయ పార్టీల నైజం. ఓడినప్పుడు నువ్వే నా ప్రాణం అనే లీడర్లు.. గెలవగానే నువ్వెవరో నేను గుర్తుపట్టను అన్నట్లు వ్యవహరిస్తారు. ఇక్కడ లాజికల్‌గా ఆలోచించాల్సిన ప్రశ్న ఒకటి ఉంది. ఒకవేళ భవిష్యత్తులో వీరు మళ్లీ గెలిచి అధికారంలోకి వస్తే.. ఇప్పుడు చెప్తున్నట్లు అన్నీ కార్యకర్తల చేతుల్లోనే పెట్టగలరా? అంటే అది ముమ్మాటికీ అసాధ్యం, కేవలం ఒక మాయమాట మాత్రమే. ఎందుకంటే, ఏ రాజకీయ పార్టీ అయినా సరే.. క్షేత్రస్థాయి కార్యకర్తలకు, లోకల్ లీడర్లకు పూర్తిస్థాయిలో అధికారాలు బదిలీ చేస్తే, వారు స్థానికంగా చేసే పంచాయితీల వల్లే ప్రభుత్వానికి తీవ్రమైన వ్యతిరేకత వస్తుందని అధినాయకత్వం ఎప్పుడూ భయపడుతుంది. అందుకే, అధికారంలోకి రాగానే లీడర్లు మళ్లీ అధికార యంత్రాంగం ని ఆశ్రయిస్తారు, కార్యకర్తలను గేట్ల అవతలే ఉంచుతారు.దీనికి నిజమైన విరుగుడు.. కేవలం ఎన్నికల ఓటమి తర్వాత సానుభూతి కోసం పశ్చాత్తాప ప్రకటనలు చేయడం కాదు. క్రమశిక్షణతో కూడిన క్యాడర్ మైండ్ సెట్‌ను పార్టీ విధానాల ప్రకారం మొదటి నుంచీ తయారు చేయాలి. అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రభుత్వ పథకాలు, ప్రజా సమస్యలపై పోరాడేలా కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలే తప్ప.. అధికారాన్ని కేవలం ప్రత్యర్థులపై పగ సాధింపు కోసమో, వ్యక్తిగత సంపాదన కోసమో వాడుకునేలా క్యాడర్‌ను రెచ్చగొట్టకూడదు. ఎప్పుడైతే పార్టీ సిద్ధాంతాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తారో.. అప్పుడు పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో వీగిపోతాయి, ఓడిపోయాక ఇలాగే లెంపలేసుకోవాల్సి వస్తుందని ఇటీవల పరిణామాలు గుర్తు చేస్తున్నాయి. జగన్, కేటీఆర్ లాంటి అగ్రనేతలు చేస్తున్న ఈ కార్యకర్తల జపం కేవలం ప్రస్తుతం చెల్లాచెదురవుతున్న తమ ఓటు బ్యాంకును, వలసపోతున్న క్యాడర్‌ను కాపాడుకునేందుకు వేస్తున్న రాజకీయ ఎత్తుగడ . కేవలం మాటలతో కాకుండా నిజంగానే పార్టీ నిర్మాణాన్ని మార్చి, ద్వితీయ శ్రేణి నాయకత్వానికి సరైన గౌరవం ఇస్తేనే.. రాబోయే ఎన్నికల్లో ఈ పశ్చాత్తాప ప్రకటనలకు కనీస మైలేజ్ లభిస్తుందని అనని రాజకీయ పార్టీల కార్యకర్తల భావన. ఇది వైసీపీ, బీఆర్ఎస్ సమస్య కాదు. అన్నిపార్టీలది. అందరూ నేర్చుకోవాల్సిందే.

# కాంగ్రెస్ లో యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు చిచ్చు

నల్గొండ, జూలై 4, (న్యూస్ పల్స్) యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన ట్రస్ట్ బోర్డు నియామక వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర దుమారం రేపుతోంది. బుధవారం ప్రభుత్వం ప్రకటించిన ఈ బోర్డు నియామకాలు పార్టీ అంతర్గత విభేదాలను ఒక్కసారిగా రోడ్డుపైకి తెచ్చాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ నేతలను, పార్టీ సొంత క్యాడర్‌ను సంప్రదించకుండా ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాలపై గాంధీభవన్‌తో పాటు సోషల్ మీడియా వేదికగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారం చివరకు న్యూఢిల్లీలోని పార్టీ అధిష్ఠానానికి అధికారిక ఫిర్యాదుల రూపంలో చేరడం గమనార్హం.ఈ నియామకాలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏకంగా ఒక టీవీ ఛానల్ లైవ్ లోనే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలను, కీలక నేతలను కనీసం సంప్రదించకుండా ప్రభుత్వం ఈ బోర్డును ఎలా ఖరారు చేస్తుందని ఆయన బహిరంగంగానే తప్పుపట్టారు. ఏళ్ల తరబడి కాంగ్రెస్ జెండా మోసిన ఒరిజినల్ కాంగ్రెస్ నేతలకు ప్రాధాన్యత లేదంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీలో హాట్ టాపిక్‌గా మారాయి.మరోవైపు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను సైతం ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయలేదనే ప్రచారం జరుగుతోంది. దేవాలయాల వ్యవహారాలతో నేరుగా సంబంధం ఉండే అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కూడా సంప్రదించకుండానే ఈ జాబితాను ఖరారు చేశారని, దేవాదాయ శాఖ మంత్రిని పక్కనబెట్టడం వల్లే ఈ వివాదం మరింత ముదిరిందని కాంగ్రెస్ అంతర్గత వర్గాల్లో గట్టిగా చర్చ నడుస్తోంది. ప్రభుత్వం, పార్టీల మధ్య కనీస సమన్వయం లోపించిందనే దానికి ఈ పరిణామాలే నిదర్శనమని విమర్శకులు అంచనా వేస్తున్నారు.ట్రస్ట్ బోర్డులో వినోద్ వెంకటస్వామిని చేర్చడంపై పార్టీ శ్రేణుల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే వారి కుటుంబంలో వివేక్ వెంకటస్వామికి కీలక పదవులు ఉండటం, ఆయన కొడుకు ఎంపీగా విజయం సాధించడం గమనార్హం. ఇలాంటి తరుణంలో మళ్లీ అదే కుటుంబానికి చెందిన వినోద్ వెంకటస్వామికి పవిత్రమైన యాదగిరిగుట్ట బోర్డులో స్థానం కల్పించడం ఏంటని, పార్టీ కోసం రక్తం చిందించిన ఇతర సీనియర్లను ఎందుకు విస్మరించారని కొందరు నేతలు ప్రశ్నిస్తున్నారు.అన్నింటికంటే ముఖ్యంగా, మాజీ బీఆర్ఎస్ ఎంపీ సోదరుడైన సత్యనారాయణ రెడ్డిని ఈ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌గా నియమించడంపై కాంగ్రెస్ పాతకాపులు భగ్గుమంటున్నారు. దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడిన నాయకులను పక్కనబెట్టి, నిన్నగాక మొన్న పార్టీ మారిన వారికి, బీఆర్ఎస్ నేపథ్యం ఉన్నవారికి ఇలాంటి ఉన్నతమైన, ప్రతిష్టాత్మకమైన పదవులు కట్టబెట్టడం ఏంటనే ఆవేదన పార్టీ క్యాడర్‌లో వ్యక్తమవుతోంది.

మరోవైపు ప్రముఖ నటుడు చిరంజీవి భార్య కొణిదెల సురేఖను బోర్డు మెంబర్‌గా నియమించడం రాజకీయంగా సరికొత్త వివాదానికి దారితీసింది. ఆంధ్రప్రదేశ్‌తో బలమైన మూలాలు, సంబంధాలు ఉన్న ఆమెను తెలంగాణలోని అత్యంత పవిత్రమైన, ప్రతిష్టాత్మకమైన ఆలయ బోర్డులో ఎలా నియమిస్తారంటూ సోషల్ మీడియా వేదికగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికతను, తెలంగాణ సెంటిమెంట్‌ను దెబ్బతీసేలా ఈ నిర్ణయం ఉందంటూ కొందరు నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్షాలకు ఆయుధంగా మారేలా ఈ నియామకం ఉందనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.మొత్తంగా చూస్తే, యాదగిరిగుట్ట ఆలయ బోర్డు నియామకాల వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్‌లో పెద్ద చిచ్చే పెట్టింది. అసంతృప్త నేతలకు పార్టీ అధిష్ఠానం సీరియస్‌గా తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రేగిన మంటలు చల్లారేలా కనిపించడం లేదు. మరి ఈ అంతర్గత సంక్షోభాన్ని ప్రభుత్వం, పార్టీ పెద్దలు ఎలా సర్దుబాటు చేస్తారో వేచి చూడాలి.

# మహారాష్ట్ర రాజకీయాల్లో సంచలనం..

### కాంగ్రెస్ లో ఎన్సీపీ విలీనం?

ముంబై, జూలై 4, (న్యూస్ పల్స్)మహారాష్ట్రలో సంచలనమైన విషయం బయటికి వస్తోంది. మహారాష్ట్ర రాజకీయాలను శాసించిన పార్టీగా ఎన్సీపీకి, దాని అధినేత శరద్ పవార్ కి ఓ పేరుంది. కానీ.. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఎన్సీపీని కాంగ్రెస్ లో విలీనం చేయాలని ఆయన నిర్ణయించుకున్నట్లు సమాచారం. దీని వెనుక కాంగ్రెస్ అధిష్ఠానంతో

తెరువెనుక చర్చలు కూడా జరుగుతున్నాయని తెలుస్తోంది. ప్రాథమికంగా శరద్ పవార్ కాంగ్రెస్ లో తన పార్టీని విలీనం చేసేందుకు సిద్ధమైనట్లు అంటున్నారు.మహా వికాస్ అగాఢీ లో లుక లుకలు, ప్రస్తుత రాజకీయాల కారణంగా శరద్ పవార్ విసిగిపోయినట్లు తెలుస్తోంది. మహా వికాస్ అగాఢీ అధికారంలో వున్న సమయంలో శరద్ పవార్ ఎంత చెబితే అంతలా రాజకీయాలు నడిచాయి. కానీ.. మహా వికాస్ అగాఢీని, మరీ ముఖ్యంగా ఉద్ధవ్ వర్గంలో చీలిక రావడం, రాజకీయాలు మారిపోవడంతో శరద్ పవార్ ఈ నిర్ణయానికి వచ్చారు.ఒకవేళ ఈ విలీనం జరిగితే మాత్రం మహారాష్ట్ర రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. మహారాష్ట్ర రాజకీయాలకు పెద్ద దిక్కుగా వున్న శరద్ పవార్ ఇక రాజకీయాల నుంచి తప్పుకున్నట్లే లెక్క. అజిత్ పవార్ దివంగతులయ్యారు. ఉద్ధవ్ తిరుగుబాటుతో సతమతమవుతున్నారు.అయితే.. ఈ విలీన ప్రతిపాదన పూర్తిగా రాష్ట్ర స్థాయిలోనే చర్చలు జరపాలని నిర్ణయించారు. ఎన్సీపీలో ఏకాభిప్రాయం తర్వాతే ఢిల్లీలో విలీనం పూర్తి చేయాలని నిర్ణయించారు. దీని ద్వారా కాంగ్రెస్ ను కూడా బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. శరద్ పవార్ సాయంతో కాంగ్రెస్ ను దీటుగా తయారు చేయాలని అనుకుంటున్నారు.

# 19 జిల్లాల్లో పత్తి విత్తనాలు ఫ్రీ

నల్గొండ జూలై 4, (న్యూస్ పల్స్)తెలంగాణలో పత్తి రైతులకు శుభవార్త.. ఉచితంగా విత్తనాల పంపిణీ ప్రారంభమైంది. జాతీయ ఉత్పాదకత పథకంలో 19 జిల్లాల ఎంపిక చేయగా.. రైతు వేదికల్లో పంపిణీ చేయనున్నారు. రైతులకు విత్తనాలతో పాటుగా ప్లాంట్ గ్రోత్ నియంత్రకాలు, మందులు కూడా ఇస్తారు. కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం భరించి సబ్సిడీపై ఈ విత్తనాలను ఉచితంగా రైతులకు ఇస్తున్నారు.తెలంగాణలో రైతులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రాష్ట్రంలోని 19 జిల్లాల రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఎంసీపీ (జాతీయ పత్తి ఉత్పాదకత పథకం) ఉచితంగా నోటిఫైడ్ బీటీ హైబ్రిడ్ పత్తి విత్తనాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకు పంపిణీ చేయనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఎంసీపీ పథకం కింద ప్రతిపాదనలు పంపగా.. పత్తి ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచే దిశగా 19 జిల్లాలను విత్తనాల పంపిణీ కోసం ఎంపిక చేశారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ కోదండరెడ్డి, విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డిలు అధికారులతో కలిసి పత్తి విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు.రాష్ట్రంలోని 19 జిల్లాల్లో విత్తనాలు పంపిణీ ప్రారంభిస్తారు. రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ, ఖమ్మం, జనగామ, వరంగల్, నారాయణపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, జోగులాంబ గద్వాల, కరీంనగర్, నిర్మల్, ఆదిలాబాద్, కుమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లోని రైతు వేదికల్లో విత్తనాలను పంపిణీ చేస్తారు. ఈ మేరకు రైతులు పత్తి విత్తనాల పంపిణీ విషయాన్ని గమనించాలి.రాష్ట్ర విత్తన సరఫరా సంస్థ ద్వారా ఈ 19 జిల్లాలో ఒక్కో రైతుకు గరిష్ఠంగా 2.5 ఎకరాల చొప్పున విత్తనాలు పంపిణీ చేస్తారు. ఈ లెక్కన చూస్తే మొత్తం 1,27,374 ఎకరాలకు సంబంధించి 50,950 మంది రైతులకు 6.33 లక్షల ప్యాకెట్ల పత్తి విత్తనాలను అందజేయనున్నారు. ఈ పత్తి విత్తనాలకు సంబంధించి.. కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం చొప్పున మొత్తం రూ.57.02 కోట్ల సబ్సిడీని భరిస్తున్నాయి. రైతులకు పత్తి విత్తనాలతో పాటుగా ప్లాంట్ గ్రోత్ నియంత్రకాలు, వేప నూనె వంటి మందులను రాయితీపై రైతులకు అందిస్తామని అధికారులు చెబుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం టీఎస్ఎస్ఓసీఏ (సీడ్, ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ)లో ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. మొత్తం 19 సీడ్ సర్టిఫికేషన్ అధికారుల పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 7 నుంచి ఆగస్టు 12 వరకు అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్‌లో రాతపరీక్ష ఉంటుంది.

# అవినీతిలో భీమిరెడ్డి బాహుబలి

హైదరాబాద్, జూలై 4, (న్యూస్ పల్స్)ఆయన పేరు భీమిరెడ్డి.. తెలంగాణ పోలీస్ శాఖలో డిఎస్పి. డిజిపి ఆఫీసులో స్టేషనరీ వింగ్లో పనిచేస్తూ ఉంటారు. ఈయన ఇంట్లో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు మొదలుపెట్టారు. భారీగా సోదాలు చేశారు. ఈ సోదాలలో ఏకంగా వందల కోట్ల ఆస్తులను అవినీతి నిరోధక శాఖ అధికారులు గుర్తించారు.పోలీస్ శాఖలో ఈ స్థాయిలో అక్రమ సంపాదన ఉంటుందా అని ఏసీబీ అధికారులు నోటి మీద వేలుసుకుంటున్నారు. అసలు ఇంతటి సంపాదన ఎలా సాధ్యమంటూ ఆశ్చర్యపోతున్నారు. భీమ్ రెడ్డికి మొత్తం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఆస్తులు ఉన్నాయి. హైదరాబాద్.. వికారాబాద్.. జహీరాబాద్.. గచ్చిబౌలి.. రంగారెడ్డి.. శంషాబాద్ ప్రాంతాలలో భారీగా ఆస్తులు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతాలలో పోలీసులు ప్రత్యేకంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీల సమయంలో పోలీసులకు ఒక డైరీ లభించింది. ఆ డైరీలో భీమిరెడ్డికి సంబంధించిన బినామీల చిట్టా ఉన్నట్టు సమాచారం. ఆ బినామీలలో దాదాపు 15 మంది దాకా ఉన్నట్టు తెలుస్తోంది.భీమ్ రెడ్డికి సంబంధించిన ఒక బినామీ ఇంట్లో నుంచి ఏసీబీ అధికారులు వేగంగా 40 లక్షల వరకు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా.. ఇతర రాష్ట్రాలలో కూడా భీమిరెడ్డి భారీగా పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. గచ్చిబౌలి ప్రాంతంలో అత్యంత విలాసవంతమైన బహుళ అంతస్తుల భవనాన్ని తన కూతురి పేరు మీద భీమిరెడ్డి కొనుగోలు చేశారు. బెంగళూరుకు దగ్గరగా ఉన్న ఓ ప్రాంతంలో ఏకంగా ఎకరం భూమి ఉన్నట్టు తెలుస్తోంది. దీని విలువ కూడా భారీగా ఉన్నట్టు సమాచారం. ఓపెన్ ప్లాట్లు.. సాగు భూములు కూడా భీమిరెడ్డి పేరు మీద ఉన్నట్టు తెలుస్తోంది. అంతేకాదు అనేక రకాల ల్యాండ్ డాక్యుమెంట్లను కూడా ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బంగారాన్ని కూడా భారీగా కూడబెట్టినట్టు ప్రచారం జరుగుతోంది.భీమిరెడ్డి అక్రమ సామ్రాజ్యం అత్యంత పెద్దదిగా ఉంది. బ్యాంకు లాకర్లు మాత్రమే కాకుండా.. బినామీ ఖాతాలు కూడా ఉన్నాయి. ఈ ఆస్తులను మొత్తం లెక్కించడానికి ఇంకా రెండు నుంచి మూడు రోజుల వరకు పట్టే అవకాశం ఉంది. భీమిరెడ్డి.. పోలీస్ శాఖలో అవినీతి అనకొండ అని.. అక్రమ ఆస్తులను సంపాదించడంలో బాహుబలి అని.. ఏసీబీ అధికారులు చెబుతున్నారు. అతడిని త్వరలోనే అధికారికంగా అరెస్ట్ చేస్తామని.. రిమాండ్ కు తరలిస్తామని పేర్కొన్నారు.

# సాగర్ చుట్టూ స్కైవాక్....

హైదరాబాద్, జూలై 4, (న్యూస్ పల్స్)హైదరాబాద్ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. హుస్సేన్‌సాగర్‌ను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు దాని చుట్టూ సర్క్యులర్ స్కైవాక్ నిర్మించాలని నిర్ణయించింది. స్కైవాక్ ద్వారా బుద్ధుడి విగ్రహాన్ని కొత్త కోణంలో వీక్షించే అవకాశం కల్పించనుంది. అదే సమయంలో నాగార్జునసాగర్ బుద్ధవనం, ఫణిగిరి, నేలకొండపల్లి వంటి బౌద్ధ క్షేత్రాలను అభివృద్ధి చేసి ప్రత్యేక టూరిజం ప్యాకేజీలు తీసుకురావాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.హైదరాబాద్ ప్రజలకు, పర్యాటక ప్రేమికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నగరంలోని హుస్సేన్‌సాగర్‌ను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రేవంత్ రెడ్డి సర్కార్ కీలక అడుగు వేస్తోంది. ఇప్పటికే బోటింగ్ సౌకర్యంతో సందర్శకులను ఆకట్టుకుంటున్న హుస్సేన్‌సాగర్‌కు మరింత ప్రత్యేక ఆకర్షణను జోడిస్తూ సరస్సు చుట్టూ ఆధునిక సర్క్యులర్ స్కైవాక్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న ఈ స్కైవాక్ ద్వారా సందర్శకులు హుస్సేన్‌సాగర్ మధ్యలోని ప్రపంచ ప్రసిద్ధ ఏకశిల బుద్ధ విగ్రహాన్ని సరికొత్త కోణంలో వీక్షించే అవకాశం పొందనున్నారు. సాయంత్ర వేళల్లో సరస్సు అందాలు, నగర వెలుగులు, బుద్ధ విగ్రహం ఒకే వేదికపై కనిపించేలా ఈ ప్రాజెక్టును రూపొందించనున్నట్లు సమాచారం. దీంతో హైదరాబాద్ టూరిజానికి మరో కొత్త గుర్తింపు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.ఇదే సమయంలో నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని కూడా అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. అక్కడ అంతర్జాతీయ బుద్ధ మ్యూజియం, హైటెక్ ఎగ్జిబిషన్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. బుద్ధుడి జీవిత ఘట్టాలను ప్రతిబింబించే శిల్పాలు, మహాస్తూపం, ఇతర ఆకర్షణలను మరింత విస్తరించి పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం 274 ఎకరాల్లో విస్తరించిన బుద్ధవనాన్ని మరింత ఆధునికంగా తీర్చిదిద్దనున్నారు.అంతేకాకుండా ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో భారీ మట్టి బౌద్ధ స్తూపం నిర్మించేందుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాగే ఫణిగిరి, బుద్ధవనం, నేలకొండపల్లి, హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ బుద్ధ విగ్రహాన్ని కలుపుతూ ప్రత్యేక బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.వీకెండ్ టూరిజాన్ని ప్రోత్సహించేలా ఒక రోజు, రెండు రోజుల ప్రత్యేక పర్యాటక ప్యాకేజీలను కూడా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. దేశీయ పర్యాటకులతో పాటు విదేశాల నుంచి వచ్చే బౌద్ధ యాత్రికులను ఆకర్షించేలా ప్రత్యేక బౌద్ధ, జైన టూరిజం సర్క్యూట్లను రూపొందించనుంది. ఈ ప్రాజెక్టులు అమలైతే రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త ఊపు రావడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది.



# క్యాంపు కార్యాలయాలు కథేంటీ

హైదరాబాద్, జూలై 4, (న్యూస్ పల్స్)తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీ మధ్య రాజకీయ వైరం రోజురోజుకు ముదిరి పాకాన పడుతోంది. రేవంత్ విమర్శలు చేయడం.. భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రతి విమర్శలు చేయడం.. పోటాపోటీగా సవాళ్లు విసురుకోవడం.. ఇలా ఈ రెండు పార్టీల మధ్య రాజకీయ వివాదం సాగుతోంది. రేవంత్ రెడ్డి క్యాంప్ ఆఫీసుల వ్యవహారం రాజకీయ, అధికారవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి ముఖ్యమంత్రులు సచివాలయం నుంచి పనిచేస్తారు. వెసులుబాటు కోసం క్యాంప్ ఆఫీస్‌లు ఏర్పాటు చేసుకుంటారు. సహజంగా ఇంటినే క్యాంప్ ఆఫీస్‌గా మార్చుకున్న ముఖ్యమంత్రులు అనేక మంది ఉన్నారు. కానీ.. రేవంత్ రెడ్డి ఏకంగా ఐదు క్యాంపు కార్యాయాలయాలు ఏర్పాటు చేసుకోవడంపై రాజకీయ విశ్లేషకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. భారత ప్రధాన మంత్రి మోదీకి సైతం ఇన్ని క్యాంపు కార్యాలయాలు లేవని సీనియర్ అధికారులు గుర్తు చేస్తున్నారు. మోదీకి న్యూ ఢిల్లీలో అధికారిక నివాసంతోపాటు క్యాంప్ కార్యాలయం ఒకటి ఉన్నది. కానీ.. తెలంగాణలో రేవంత్ రెడ్డికి సచివాలయంలో ప్రత్యేక కార్యాలయంతోపాటు.. జూబ్లీహిల్స్ నివాసంలో క్యాంప్ కార్యాలయం ఉంది. ఈ రెండూ కాకుండా జూబ్లీహిల్స్ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం (ఎంసీఆర్ హెచ్ఆర్డీ)లో ఒక కార్యాలయం నిర్మించారు. ఇక బంజారాహిల్స్ పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సైతం ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. తాజాగా రంగారెడ్డి జిల్లాలో నిర్మించ తలపెట్టిన భారత్ ఫ్యూచర్ సిటీలో ఒక కార్యాలయం ఏర్పాటు చేయడం గమనార్హం. అంటే.. మొత్తంగా ఆయనకు ఐదు అధికారిక కార్యాలయాలు ఉన్నాయి.రేవంత్ రెడ్డి ఇటీవల కాలంలో భారత రాష్ట్ర సమితి మీద విమర్శల జోరు పెంచారు. ప్రతి సభలోను గణాంకాలతో సహా విమర్శలు చేస్తున్నారు. వీటికి గులాబీ పార్టీలో కీలక నేతగా ఉన్న కేటీఆర్ గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. అయితే ఇటీవల కేటీఆర్ ఒక కీలక ఆరోపణ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని కేటీఆర్ తీవ్రస్థాయిలో ఎండగట్టారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాదాపు 200 కోట్లు ఖర్చుతో కొత్త క్యాంపు కార్యాలయం నిర్మిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే ప్రగతిభవన్ ఉందని.. అది అందుబాటులో ఉండగానే రేవంత్ రెడ్డి 200 కోట్లతో కొత్త కార్యాలయాన్ని నిర్మిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కేవలం కొత్త భవనం చుట్టూ రక్షణ గోడ నిర్మించడానికి 19 కోట్లు ఖర్చు పెడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.. అంతేకాకుండా ముఖ్యమంత్రి తన సతీమణితో కలిసి కొత్త భవనంలోకి అర్ధరాత్రి పూట గృహప్రవేశం చేశారని కేటీఆర్ ఆరోపించారు. అంత అర్ధరాత్రి పూట దొంగచాటుగా వెళ్లాల్సిన అవసరం ఏముందని కేటీఆర్ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు.గతంలో కూడా గులాబీ పార్టీకి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా విభాగాలు రేవంత్ రెడ్డి నిర్మిస్తున్న భవనానికి సంబంధించిన ఫోటోలను బయటపెట్టాయి. అప్పట్లో కూడా గులాబీ పార్టీ రేవంత్ రెడ్డి నిర్మిస్తున్న భవనం మీద విమర్శలు చేసింది. అసలు ఎందుకు ఈ స్థాయిలో భవన నిర్మించాలో చెప్పాలని డిమాండ్ చేసింది. మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావుకు కూడా ఇన్ని క్యాంప్ కార్యాలయాలు అప్పట్లో లేవని సీనియర్ అధికారులు అంటున్నారు. ఆయనను మించి రేవంత్ రెడ్డి క్యాంప్ ఆఫీసులను ఏర్పాటు చేసుకుంటున్నారని పేర్కొంటున్నారు. ఆయన వెసులుబాటు రీత్యా ఎక్కడికక్కడ క్యాంపు కార్యాలయాలు పెట్టుకున్నా.. అక్కడి సమీక్షలకు వెళ్లటానికి సీనియర్ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రేవంత్ రెడ్డి ఏ పూట ఎక్కడ ఉంటారు? ఏ సమావేశం ఎక్కడ పెడతారు? అనే ఆదుర్దాను.. ఉన్నతాధికారులతో పాటు ఆయనను కలవాలనుకునే నాయకులు సైతం నిత్యం ఎదుర్కొంటున్నారని సీనియర్ అధికారుల చర్చించుకుంటున్నారు. ఎక్కడ సమీక్ష ఉంటే అక్కడికి అధికారులు కట్టగట్టుకుని పోవాల్సి వస్తున్నదని అంటున్నారు. పైగా నిత్యం ఈ కార్యాలయాల్లో మెయింటనెన్స్ సైతం ఉంటుందని గుర్తు చేస్తున్నారు. ఇన్ని బదులు.. సచివాలయం లేదా అధికారిక క్యాంప్ కార్యాలయంలో సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తే ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు మంత్రులు, ఉన్నతాధికారుల సమయం ఆదా అవుతుందని ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వ్యాఖ్యానించారు.

మోదీకి రెండే కార్యాలయాలు..

న్యూఢిల్లీ రైసినా హిల్స్ సేవాతీర్థ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అధికారిక కార్యాలయం ఉంది. లోక కళ్యాణ్ మార్గ్‌లో ప్రధాన మంత్రి అధికారిక నివాసం (క్యాంప్ ఆఫీసు) ఉంది. ఈ రెండు తప్ప అదనంగా ఆయనకు ఎక్కడా కార్యాలయాలు లేవు. తెలంగాణకు రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కే చంద్రశేఖర్ రావుకు కూడా సచివాలయం ఆరో అంతస్తులో కార్యాలయం ఉంది. బేగంపేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ (ప్రగతి భవన్) అధికారిక నివాసం ఉండేది. తన పదవీకాలంలో సచివాలయం బదులు ఎక్కువగా ప్రజా భవన్‌లోనే మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ ఉండేవారు. ఇది సచివాలయానికి సమీపంలో ఉండటంతో ఉన్నతాధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులకు అంతగా ఇబ్బంది ఉండేది కాదని ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వ్యాఖ్యానించారు. మిగతా సమయం ఎక్కువగా సిద్దిపేట జిల్లాలోని ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో గడిపేవారు.కేసీఆర్ వ్యవహార శైలిపై గడీల పాలన అంటూ విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి.. ముఖ్యమంత్రి అయిన తర్వాత సచివాలయానికి వస్తారని చాలా మంది అధికారులు భావించారు. కానీ దానికి భిన్నంగా పరిస్థితులు ఉన్నాయన్న చర్చలు వినిపిస్తున్నాయి. అది కూడా ఏకంగా ఐదు కార్యాలయాల నుంచి విధులు నిర్వహిస్తుండటంపై రాజకీయ పరిశీలకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయంలోని ఆరో అంతస్తులో సీఎం రేవంత్ రెడ్డికి కార్యాలయంతోపాటు.. సీఎంవో అధికారులకు ప్రత్యేక చాంబర్లు ఏర్పాటు చేశారు. కానీ.. మంత్రివర్గ సమావేశాలు ఉన్నప్పుడు తప్ప ఇతర సమయాల్లో సీఎం సచివాలయానికి రావడం లేదు. మరో విశేషం ఏమిటంటే.. కనీసం వారానికి ఒకటి రెండుసార్లు కూడా రాకపోయినా.. ఆరో అంతస్తులో సాధారణ పౌరులు, మీడియా ప్రతినిధులకు ప్రవేశాన్ని నిషేధించడంపై మీడియా వర్గాల్లో తరచూ చర్చ సాగుతోంది. ముందస్తు అనుమతులు ఉంటే తప్ప ప్రవేశం లేకుండా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సీ బ్లాక్‌లో సీఎం కార్యాలయానికి ప్రజా ప్రతినిధులు, సాధారణ పౌరులు, అధికారులు, మీడియా ప్రతినిధులు వెళ్లి వస్తుండేవారు. కానీ.. ఇప్పుడు అటు వైపు వెళ్లడం అసాధ్యంగా మారింది.

మాజీ సీఎం కేసీఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి?

నూతన సచివాలయం నిర్మాణం చేసిన తరువాత కేసీఆర్ హయాంలో అమలు అయిన విధానాలనే రేవంత్ రెడ్డి కూడా కొనసాగిస్తుండటంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణ ప్రజలే కాదు.. పార్టీ కార్యకర్తలు, నాయకులు సైతం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ హయాలో గడీల పాలన, నియంత, ఫామ్‌హౌస్ సీఎం అని పలు రకాలుగా విమర్శించి మనం చేస్తున్నది ఏమిటి? అంటూ పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతర్గత సంభాషణల్లో మండిపడుతున్నారు. ప్రగతి భవన్ ముందు రోడ్డుపై ఉన్న ఇనుప కంచెను బద్దలు చేశామని చెప్పుకొంటున్న రేవంత్ రెడ్డి? సచివాలయం, మిగతా కార్యాలయాల్లో చేస్తున్నదేమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ముఖ్యమంత్రిగా మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి. అలా కాకుండా ఏ రోజు ఏ సమయంలో ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితిని తీసుకువచ్చారనే అభిప్రాయాలు ఐఏఎస్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఒకరోజు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, మరో రోజు ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్, జూబ్లీహిల్స్ అధికారిక నివాసంలో సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే పరిపాలన కొనసాగిస్తే గత సీఎం కేసీఆర్ మాదిరి అపఖ్యాతి పాలు కావడం ఖాయమని, ప్రజలకు సమాధానం చెప్పుకోలేని దుస్థితి ఎదురవుతుందని నాయకులు వాపోతున్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా క్యాంప్ కార్యాలయాల పై స్పష్టమైన నిర్ణయం తీసుకుని అందరికీ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని కోరుతున్నారు.మళ్లీ ఇప్పుడు కేటీఆర్ రంగంలోకి దిగి గృహప్రవేశం చేశారని రేవంత్ రెడ్డి మీద ఆరోపణలు చేసిన నేపథ్యంలో.. కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా కౌంటర్ ఇస్తుందో చూడాలి. ఒకవేళ భవనం నిర్మించకపోతే కాంగ్రెస్ పార్టీ ఈ పాటికే ఎదురుదాడి చేసేది. కానీ కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్దంగా ఉందంటే ఏదో జరుగుతోందనే అనుకోవాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# పాలమూరు బ్రహ్మోస్ యూనిట్

## మూడు గ్రామాల్లో భూమి గుర్తింపు

మహబూబ్ నగర్, జూలై 4(న్యూస్ పల్స్)రక్షణ రంగ తయారీలో తెలంగాణకు మరో భారీ అవకాశం తలుపు తడుతోంది. ప్రపంచంలోని వేగవంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణుల్లో ఒకటైన బ్రహ్మోస్‌కు సంబంధించిన తయారీ కేంద్రాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేసే ప్రతిపాదనపై కదలికలు మొదలైనట్లు సమాచారం. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని చౌదర్‌పల్లి, బస్వాయిపల్లి, జీనుగురాల గ్రామాల సమీపంలో సుమారు 416 ఎకరాల భూమిని గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు.ఈ ప్రాజెక్టుకు తుది అనుమతులు లభిస్తే, ఇది కేవలం పాలమూరు పారిశ్రామిక ముఖచిత్రాన్నే కాకుండా తెలంగాణ రక్షణరంగ వ్యవస్థలో భారీ మార్పులు తెచ్చే పెద్ద పెట్టుబడిగా మారే అవకాశం ఉంది. ఇప్పటివరకు వ్యవసాయం, వలసలు, సాధారణ పరిశ్రమల చర్చలకే పరిమితమైన పాలమూరు ప్రాంతం.. రక్షణ తయారీ రంగంలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే అవకాశాన్ని ఈ ప్రతిపాదన తెచ్చిపెట్టింది.బ్రహ్మోస్ వంటి అత్యంత సున్నితమైన రక్షణ తయారీ ప్రాజెక్టులకు భద్రత, భూమి లభ్యత, రోడ్డు కనెక్టివిటీ, విమానాశ్రయానికి చేరువ, ఇప్పటికే ఉన్న సాంకేతిక పర్యావరణం వంటి అంశాలు కీలకం. దేవరకద్ర ఈ కోణాల్లో అనుకూలంగా ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.ప్రతిపాదిత స్థలం జాతీయ రహదారి 44కి సమీపంలో ఉంది. హైదరాబాద్‌ను బెంగళూరుతో కలిపే ఈ మార్గం దేశంలో అత్యంత ముఖ్యమైన రవాణా కారిడార్లలో ఒకటి. అలాగే శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉండటం కూడా లాజిస్టిక్స్ పరంగా ప్రయోజనకరంగా భావిస్తున్నారు.హైదరాబాద్‌లో రక్షణ, ఏరోస్పేస్ రంగాలకు సంబంధించిన సంస్థలు ఇప్పటికే బలంగా ఉన్నాయి. ప్రత్యేకించి డిఆర్?డిఎల్? పక్కన ఇప్పటికే బ్రహ్మోస్? ఇంటెగ్రేషన్? కాంప్లెక్స్? ఉంది. ఇక్కడ క్షిపణులకు వివిధ వ్యవస్థలతో అనుసంధానించే పని జరుగుతుంది. అదేకాకుండా, ల్యాబ్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, మిధాని, ఊంఒ కార్యకలాపాలు, ప్రైవేట్ ఏరోస్పేస్ కంపెనీలు తెలంగాణకు బలమైన పునాది కల్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు దగ్గరగా, విస్తారమైన భూమి అందుబాటులో ఉండే మహబూబ్‌నగర్‌ను విస్తరణ కేంద్రంగా చూడవచ్చన్న అభిప్రాయం ఉంది.దేవరకద్ర మండలంలోని చౌదర్‌పల్లి, బస్వాయిపల్లి, జీనుగురాల పరిసరాల్లో భూమిని పరిశీలించినట్లు తెలుస్తోంది. పరిశ్రమల శాఖ స్థాయిలో భూమి గుర్తింపు, ప్రాథమిక సౌకర్యాల పరిశీలన, ప్రాజెక్టు అనుకూలతపై కసరత్తు జరిగినట్లు సమాచారం.భూమి సుమారు 400 నుంచి 416 ఎకరాల మధ్య ఉండొచ్చని చెబుతున్నారు. రక్షణ తయారీ యూనిట్‌కు ప్రధాన ఉత్పత్తి ప్రాంతం మాత్రమే కాకుండా, పరీక్షలు, నిల్వ, భద్రతా వలయం, రవాణా సౌకర్యాలు, అనుబంధ పరిశ్రమల కోసం కూడా విస్తారమైన స్థలం అవసరం అవుతుంది. అందుకే ఇలాంటి ప్రాజెక్టులకు పెద్ద భూప్రాంతం అవసరం అవుతుంది.అయితే ఈ దశలో ప్రాజెక్టు ఇంకా ప్రతిపాదన, స్థల పరిశీలన, అనుమతుల దశలోనే ఉంది. కేంద్ర రక్షణ శాఖ, బ్రహ్మోస్ ఏరోస్పేస్ రాష్ట్ర ప్రభుత్వం స్థాయిల్లో తుది నిర్ణయాలు పూర్తయ్యాకే నిర్మాణంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.బ్రహ్మోస్ యూనిట్ ప్రతిపాదనతో తెలంగాణ రక్షణ తయారీ పటంలో మరింత ప్రాధాన్యం పొందే అవకాశం.బ్రహ్మోస్ అనేది భారత్?రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి వ్యవస్థ. భారత , రష్యాకు చెందినజీ భాగస్వామ్యంతో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఏర్పడింది. బ్రహ్మపుత్ర, మోస్క్వా నదుల పేర్ల నుంచి 'బ్రహ్మోస్' అనే పేరు వచ్చింది.ఈ క్షిపణిని భూమి, సముద్రం, గగనం, జలాంతర్గామి వేదికల నుంచి ప్రయోగించవచ్చు. వేగం, ఖచ్చితత్వం, వివిధ వేదికల నుంచి ప్రయోగించగల సామర్థ్యం కారణంగా బ్రహ్మోస్ భారత రక్షణ వ్యవస్థలో కీలకమైన ఆయుధంగా గుర్తింపు పొందింది.ఇటీవలి సంవత్సరాల్లో బ్రహ్మోస్ కేవలం భారత సైనిక సామర్థ్యానికే కాకుండా, రక్షణ ఎగుమతులకూ ముఖ్యమైన ఉత్పత్తిగా మారింది. ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ వ్యవస్థల ఎగుమతి ఒప్పందం తర్వాత, ఈ క్షిపణి అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా భారత తయారీ సామర్థ్యానికి ప్రతీకగా నిలిచింది. ప్రస్తుతం యూఏఈ కూడా ఈ వ్యవస్థను కొనుగోలు చేయాలనే ఆసక్తితో ఉందనే వార్తలు వస్తున్నాయి.ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ ఫెసిలిటీఇప్పటికే ప్రారంభమైంది. ఆ యూనిట్‌లో అసెంబ్లీ, ఇంటిగ్రేషన్, టెస్టింగ్ వంటి కీలక ప్రక్రియలు జరుగుతున్నాయి. లక్నో యూనిట్ ప్రారంభం తర్వాత బ్రహ్మోస్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, సరఫరా గొలుసును బలపరచడం, దేశీయ రక్షణ తయారీని విస్తరించడం వంటి అంశాలపై కేంద్రం దృష్టి పెట్టింది. తెలంగాణలో కొత్త యూనిట్‌పై చర్చలు జరగడం సహజమైన పరిణామంగా పరిశ్రమ వర్గాలు చూస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న రక్షణ, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, మెటీరియల్స్, ప్రెసిషన్ ఇంజినీరింగ్ సామర్థ్యాలు ఈ ప్రతిపాదనకు బలం చేకూరుస్తున్నాయి.ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ ప్రాజెక్టుకు ప్రారంభ దశలో సుమారు ?500 కోట్ల పెట్టుబడి రావొచ్చని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. రక్షణ తయారీ యూనిట్‌లు సాధారణ పరిశ్రమల కంటే భిన్నంగా ఉంటాయి. భద్రతా ప్రమాణాలు, నాణ్యత పరీక్షలు, ప్రత్యేక పరికరాలు, అధునాతన తయారీ సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అవసరం అవుతాయి.ఈ యూనిట్ ఏర్పడితే ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,500 నుంచి 2,000 ఉద్యోగాలు రావొచ్చని అంచనా. తయారీ, ఇంజినీరింగ్, నాణ్యత నియంత్రణ, లాజిస్టిక్స్, భద్రత, మెయింటెనెన్స్, పరిపాలన, అనుబంధ సేవల రంగాల్లో ఉపాధి అవకాశాలు ఏర్పడే వీలుంది.దీంతో పాటు చిన్న, మధ్య తరహా అనుబంధ పరిశ్రమలకు కూడా కొత్త అవకాశాలు తెరుచుకోవచ్చు. రక్షణ తయారీ రంగంలో ఒక్క ప్రధాన యూనిట్ వచ్చినా, దానికి సరఫరా చేసే భాగాలు, సామాగ్రి, పరికరాలు, ఎలక్ట్రానిక్స్, ప్యాకేజింగ్, రవాణా వంటి రంగాల్లో స్థానిక వ్యాపారాలకు అవకాశం పెరుగుతుంది.మహబూబ్‌నగర్ జిల్లా చాలా కాలంగా వలసల జిల్లాగా గుర్తింపు పొందింది. సాగునీటి ప్రాజెక్టులు, రోడ్డు కనెక్టివిటీ, హైదరాబాద్‌కు చేరువ, కొత్త పెట్టుబడులతో ఈ ప్రాంతం గత కొన్నేళ్లుగా మార్పు దశలో ఉంది. బ్రహ్మోస్ వంటి హై–టెక్ రక్షణ తయారీ యూనిట్ ఇక్కడికి వస్తే, అది కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదు.. ప్రాంతీయ అభివృద్ధికి కొత్త మలుపు అవుతుంది.దేవరకద్ర పరిసరాల్లో మౌలిక వసతులు మెరుగుపడే అవకాశం ఉంది. రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా, భద్రతా వ్యవస్థలు, కార్మికులకు నివాసాలు, శిక్షణా కేంద్రాలు, విద్యా సంస్థలు, చిన్న వ్యాపారాలు పెరగొచ్చు. హోటళ్లు, రవాణా, రియల్ ఎస్టేట్, సేవా రంగాలకూ దీని ప్రభావం ఉండే అవకాశం ఉంది.

తెలంగాణకు డిఫెన్స్ క్లస్టర్ అవకాశం

తెలంగాణ ఇప్పటికే దేశంలోని ముఖ్యమైన ఏరోస్పేస్, డిఫెన్స్ కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. హైదరాబాద్ పరిసరాల్లో డీఆర్డీఓ ల్యాబ్స్, బీడీఎల్, మిధానీ, ఈసీఐఎల్,హెచ్ ఏఎల్ కార్యకలాపాలు, అంతర్జాతీయ ఏరోస్పేస్ సంస్థల భాగస్వామ్యాలు ఉన్నాయి. ప్రైవేట్ రంగంలో కూడా ప్రెసిషన్ ఇంజినీరింగ్, డ్రోన్స్, ఏరోస్ట్రక్చర్స్, రక్షణ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో సంస్థలు పెరుగుతున్నాయి.ఈ పరిస్థితుల్లో మహబూబ్‌నగర్‌లో బ్రహ్మోస్ యూనిట్ ఏర్పడితే, హైదరాబాద్‌కు దక్షిణంగా కొత్త రక్షణ తయారీ వలయం ఏర్పడే అవకాశం ఉంది. హైదరాబాద్?మహబూబ్‌నగర్?బెంగళూరు మార్గం భవిష్యత్తులో డిఫెన్స్, ఏరోస్పేస్ తయారీకి మరింత కీలకంగా మారవచ్చు.అయితే ఈ ప్రాజెక్టు అమలు విషయంలో ఇంకా కీలక దశలు మిగిలే ఉన్నాయి. భూమి బదలాయింపు, పర్యావరణ అనుమతులు, భద్రతా అనుమతులు, కేంద్ర రక్షణ శాఖ ఆమోదం, బ్రహ్మోస్ ఏరోస్పేస్ తుది నిర్ణయం వంటి అంశాలు పూర్తయ్యాకే ప్రాజెక్టు నిర్మాణ దశకు వెళ్లే అవకాశం ఉంటుంది.రక్షణ రంగ ప్రాజెక్టులు సాధారణ పరిశ్రమల మాదిరిగా వేగంగా ప్రకటించి వెంటనే ప్రారంభించే విధంగా ఉండవు. భద్రత, వ్యూహాత్మక అవసరాలు, సరఫరా వ్యవస్థ, భూమి స్థితి, సాంకేతిక అవసరాలు అన్నీ సమగ్రంగా పరిశీలించిన తర్వాతే ముందడుగు పడుతుంది.ప్రతిపాదన తుది ఆమోదం పొందితే, ఇది తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో ముఖ్యమైన మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది. ఒకవైపు రాష్ట్రానికి భారీ పెట్టుబడి, మరోవైపు పాలమూరుకు ఉపాధి అవకాశాలు, ఇంకోవైపు దేశ రక్షణ తయారీ సామర్థ్యానికి కొత్త బలం లభించవచ్చు.

# మారుతోన్న రాయలసీమ

కర్నూలు, జూలై 4,రాయలసీమ నుంచి ఎంతోమంది ముఖ్యమంత్రులు వచ్చారు. రాయలసీమ కేంద్రంగా ఎందరో రాజకీయాలు చేశారు. కానీ ఆ స్థాయిలో రాయలసీమ మాత్రం అభివృద్ధి చెందలేదు. కానీ కూటమి వచ్చిన తరువాత రాయలసీమ రూపురేఖలు మారుతున్నాయి. దశాబ్దాలుగా కేవలం కాగితాలకే పరిమితమై, రాజకీయ శంకుస్థాపనల డ్రామాతో విసిగిపోయిన కడప స్టీల్ ప్లాంట్ వ్యవహారంలో ఎట్టకేలకు ఒక బలమైన ముందడుగు పడింది. కడప స్టీల్ ప్లాంట్ కు శ్రీకారం చుట్టనున్నారు. ఇది కేవలం కొబ్బరికాయలు కొట్టే మరో సాంప్రదాయక భూమి పూజ కాదు. పక్కాగా నిర్మాణ పనుల ప్రారంభోత్సవం. జిందాల్ ఆధ్వర్యంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ తొలి దశ ఉత్పత్తిని అత్యంత వేగంగా అందుబాటులోకి తెచ్చేలా ఒక లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఇది నిజంగా రాయలసీమ చరిత్రలో సువర్ణ అధ్యాయం. ఒకప్పుడు ఫ్యాక్షన్ రాజకీయాలతో వివాదాల మయంగా మారిన రాయలసీమ.. ఇప్పుడు పారిశ్రామికంగా.. రాయల పరిశ్రమల సీమగా రూపాంతరం చెందుతూ ఉండడం శుభపరిణామం.ఉత్పత్తి రంగానికి సంబంధించిన పరిశ్రమలు రాయలసీమలో ఏర్పాటు అవుతున్నాయి. అయితే ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా నిలబెట్టడంలో శ్రీ సిటీ కీలక పాత్ర పోషించింది. గ్లోబల్ కంపెనీలకు క్యారాఫ్ అడ్రస్ గా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ జరుగుతున్న పరిశ్రమల జాతర ఒక ఎత్తు అయితే.. ఇటీవల ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ రంగాల్లో వచ్చిన పెట్టుబడులు మరో ఎత్తు. రాయల్ ఎన్ఫీల్డ్, హీరో మోటో కార్ప్ వంటి దిగ్గజ సంస్థలు రాయలసీమలో వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో తమ ప్లాంట్లను నిర్మించాయి. వేలాదిమంది స్థానిక యువతకు, గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించాయి. గతంలో వచ్చిన కియా మోటార్స్ అనంతపురం జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించింది. అయితే ప్రస్తుతం శ్రీ సిటీ ఉమ్మడి చిత్తూరు జిల్లా పారిశ్రామిక వైభవానికి సరికొత్త కేంద్రంగా మారింది.అన్నింటికీ మించి రాయలసీమ గ్రీన్ ఎనర్జీ రంగంలో దేశంలోనే టాప్ హబ్ గా మారింది. కర్నూలు, నంద్యాల జిల్లాలో గ్రీన్ కో, ఆర్సలర్ మిట్టల్, ఐర్ఈడిఏ భాగస్వామ్యంతో ప్రపంచంలో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్టులు వేగం గా రూపుదిద్దుకుంటున్నాయి. గతంలో వెనుకబడిన ప్రాంతంగా.. కరువు సీమగా ముద్రపడిన రాయలసీమ.. ఇప్పుడు పరిశ్రమలకు స్వర్గధామంగా మారింది. అటు బెంగళూరు ఐటి, ఆటోమొబైల్ క్యారీడర్.. ఇటు చెన్నై పోర్టులకు కనెక్టివిటీ ఉండడంతో రాయలసీమ కు ప్లస్ పాయింట్ గా నిలుస్తోంది. ప్రధానంగా ఖనిజ సంపద, ఇనుప ఖనిజం, సున్నపురాయి నిల్వలు భారీ సిమెంట్, స్టీల్ పరిశ్రమలకు బలమైన పునాదులుగా మారాయి. బలమైన రాజకీయ సంకల్పం, స్థిరమైన పారిశ్రామిక విధానాలతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుండడంతో రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధి సాధ్యం అవుతుంది.ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎప్పుడు ఏ టర్న్ తీసుకుంటాయో ఊహించడం చాలా కష్టం. నిన్నటి వరకూ ఓ లెక్కన సాగిన రాజకీయం.. నేటి ఉదయానికి మరోలా మారిపోతుంది. అధికార టీడీపీ కూటమి, విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మధ్య సాగుతున్న పొలిటికల్ వార్‌లో.. "క్రెడిట్" అనే అంశం చాలా కీలకంగా మారుతోంది. ఏ అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించి అయినా మేమంటే మేమే కారణమనే వైఖరి పార్టీలలో కనిపిస్తోంది. మొన్నటి గూగుల్ డేటా సెంటర్ మొదలుకుని.. నేటి కడప స్టీల్ ప్లాంట్ వరకూ పొలిటికల్ పార్టీలు ఈ" క్రెడిట్"ను తమకు అనుకూలంగా మార్చుకునే పనిలో ఉండగా.. ఆయా పార్టీల మద్దతుదారులు సోషల్ మీడియాలో వీటిని హోరెత్తిస్తున్నారు.వైఎస్సార్ కడప జిల్లాలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. సీఎం చంద్రబాబు ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రెండు దశాబ్దాల రాయలసీమ ప్రజల కల ఈరోజు నెరవేరిందన్నారు. సున్నపురాళ్లపల్లిలో జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించి ఈ కలను నిజం చేశామని ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వంలో కేవలం శంకుస్థాపనలతో సరిపెట్టి ప్రజలను మభ్యపెడితే... మేం పనులు మొదలుపెట్టి రాయలసీమ స్టీల్ ప్లాంటుకు వాస్తవరూపం ఇస్తున్నామని పనిలోపనిగా వైసీపీపైనా విమర్శలు చేశారు. 2028 నాటికి కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తామన్నారు చంద్రబాబు.కడపలో స్టీల్ ప్లాంట్ పనుల ప్రారంభంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. సజ్జన్ జిందాల్, జేఎస్ డబ్ల్యూ స్టీల్ బృందానికి అభినందనలు తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకమైన మైలురాయిగా జగన్ అభివర్ణించారు. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంటూ ట్వీట్ చేశారు. ఎన్నో ఏళ్ల కృషి, ప్రణాళిక అనే పునాదులపై ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు నిర్మితమవుతాయన్న వైఎస్ జగన్.. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే కడప స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టుకు కీలకమైన పునాదులు వేశామన్నారు.పర్యావరణ అనుమతులు, నీటి కేటాయింపు, భూముల కేటాయింపు, రహదారుల అనుసంధానం వంటి మౌలిక సదుపాయాల కోసం భూమిని అందించామన్నారు. ఈ కారణాలతోనే ప్రాజెక్టు వేగంగా కదిలిందన్న జగన్.. కూటమి ప్రభుత్వం రెండేళ్లుగా ఈ ప్రాజెక్టు పనులు నిలిపివేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా పనులు ప్రారంభం కావటం సంతోషకరమంటూ జేఎస్‌డబ్ల్యూ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.మరోవైపు జగన్ చేసిన ట్వీట్‌కు సజ్జన్ జిందాల్ రిప్లై ఇచ్చారు." మీ శుభాకాంక్షలకు ధన్యవాదాలు, జగన్ గారు..మీ ప్రభుత్వ హయాంలో లభించిన ప్రారంభ అనుమతుల నుంచి నేటి ఈ ప్రారంభోత్సవం వరకు సాగిన ఈ ప్రయాణం నిరంతర కృషికి నిదర్శనం. ఈ ప్రాంత యువత, కుటుంబాల కోసం ఈ ప్రాజెక్ట్‌ను వేగంగా పూర్తి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము." అంటూ జిందాల్ ట్వీట్ చేశారు. సజ్జన్ జిందాల్ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో టీడీపీ వర్సెస్ వైసీపీగా మారుతోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతుల ద్వారానే కడప స్టీల్ ప్లాంట్ సాధ్యమైందని స్వయంగా జిందాల్ చెప్పారని వైసీపీ మద్దతుదారులు ట్వీట్లు చేస్తున్నారు. జగన్ హయాంలో వేగంగా ఇచ్చిన అనుమతులతోనే ఈ ప్రాజెక్టు కల సాకారమవుతోందని.. టీడీపీ ప్రభుత్వం క్రెడిట్ చోరీకి పాల్పడుతోందని విమర్శిస్తున్నారు. అయితే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి కావాల్సిన నీరు, కరెంట్, రహదారులు వంటి మౌలిక వసతులు అభివృద్ధి చేసి.. పనులు ప్రారంభమయ్యేలా చేసింది చంద్రబాబు ప్రభుత్వమని టీడీపీ శ్రేణులు కౌంటరిస్తున్నాయి.

# ఢిల్లీలో రూ.105 కోట్లతో సరికొత్త ఏపీ భవన్..!

విజయవాడ, జూలై 4, దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను చాటేలా సరికొత్త ఏపీ భవన్ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. విభజన అనంతరం సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ భవన నిర్మాణ ప్రక్రియను కూటమి ప్రభుత్వం వేగవంతం చేసింది. అక్షరాలా రూ.105 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ నూతన భవనాన్ని నిర్మించనున్నారు. ఢిల్లీకి వచ్చే రాష్ట్ర పౌరులకు, ప్రజాప్రతినిధులకు మరియు అధికారులకు అత్యుత్తమ సేవలు అందించేలా, అన్ని రకాల అత్యాధునిక వసతులతో ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు.ఈ నూతన ఏపీ భవనాన్ని సుమారు 2.5 లక్షల చదరపు అడుగుల భారీ విస్తీర్ణంలో నిర్మించనున్నారు. ఇది కేవలం ఒక అతిథి గృహంగానే కాకుండా, ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించిన పూర్తి స్థాయి పరిపాలన మరియు ఆతిథ్య కేంద్రంగా సేవలందించనుంది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన దౌత్యపరమైన సమావేశాలు, పారిశ్రామికవేత్తలతో చర్చలు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకునేలా ఇందులో కాన్ఫరెన్స్ హాళ్లు, వీఐపీ లాంజ్‌లు మరియు ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు.ఈ ప్రతిష్టాత్మక భవన నిర్మాణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన 'నేషనల్ బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్' కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పగించింది. ప్రభుత్వ నిర్మాణ రంగంలో అంతర్జాతీయ ప్రమాణాలతో భవనాలను నిర్మించడంలో ఎన్‌బీసీసీకి మంచి గుర్తింపు ఉంది. ఈ కేంద్ర సంస్థ ఆధ్వర్యంలో ఎలాంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలోనే అత్యంత నాణ్యతతో కూడిన హంగులతో ఈ నూతన ఏపీ భవన్ నిర్మాణం పూర్తి కానుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన 12 ఏళ్ల తర్వాత, ఢిల్లీలోని ఏపీ భవన్ ఆస్తుల పంపిణీకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వంతో సాగిన సుదీర్ఘ వివాదానికి కూటమి ప్రభుత్వం స్వస్తి పలికింది. ఇరు రాష్ట్రాల మధ్య కుదిరిన చారిత్రాత్మక ఒప్పందం ప్రకారం.. ఏపీ వాటాగా వచ్చిన భూమిలోనే ఈ సరికొత్త భవనాన్ని నిర్మిస్తున్నారు.

# రాజధాని చుట్టూ మరోసారి రగడ..

విజయవాడ, జూలై 4, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అంశం మరోసారి రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారింది. రాజధాని అభివృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, ప్రతిపక్షం నుంచి వస్తున్న రాజకీయ వ్యాఖ్యలు కొత్త చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా రాజధాని భవిష్యత్తుపై వస్తున్న ప్రకటనలు పెట్టుబడిదారులు, వ్యాపార వర్గాలు, ప్రజల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ) అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో నిలిచిపోయిన అనేక అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించడంతో పాటు, దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలు ప్రభుత్వం కొనసాగిస్తోంది. మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య కేంద్రాలు, విద్యా సంస్థల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది.అయితే ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన "మావిగన్" వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు కారణమయ్యాయి. ఈ ప్రకటనతో రాజధాని అంశం మరోసారి ప్రధాన రాజకీయ అజెండాగా మారింది. ఈ పరిణామాలు అమరావతి అభివృద్ధిపై ప్రభావం చూపే అవకాశం ఉందని కొందరు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ముఖ్యంగా పెట్టుబడుల విషయంలో అనిశ్చితి నెలకొనే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ప్రస్తుతం అమరావతిలో పరిశ్రమలు, ఐటీ సంస్థలు, వ్యాపార సంస్థలు పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయి. కానీ రాజధానిపై తరచూ రాజకీయ వివాదాలు కొనసాగితే కొంతమంది పెట్టుబడిదారులు నిర్ణయాలు వాయిదా వేసే పరిస్థితి ఏర్పడవచ్చని పరిశీలకులు చెబుతున్నారు. పెట్టుబడులకు స్థిరమైన వాతావరణం చాలా అవసరమని వారు సూచిస్తున్నారు.రియల్ ఎస్టేట్ రంగంపై కూడా ఈ తరహా రాజకీయ చర్చల ప్రభావం ఉండొచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో రాజధాని అంశంపై వచ్చిన వివిధ నిర్ణయాల కారణంగా నిర్మాణ రంగం మందగించిన పరిస్థితులు కనిపించాయి. ప్రస్తుతం తిరిగి నిర్మాణ కార్యకలాపాలు వేగం పుంజుకుంటున్న సమయంలో మరోసారి అనిశ్చితి ఏర్పడితే అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రభావం పడే అవకాశాన్ని కొందరు ప్రస్తావిస్తున్నారు.అమరావతి పరిసర ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాలు కూడా క్రమంగా విస్తరిస్తున్నాయి. కొత్త సంస్థలు, సేవా రంగ సంస్థలు, వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతున్నాయి. ఇలాంటి సమయంలో రాజకీయ ప్రకటనలు వ్యాపార నిర్ణయాలపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం విశ్వాసాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలపరిచే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయనే సందేశాన్ని స్పష్టంగా చేరవేయడం, రాజధాని నిర్మాణంపై దీర్ఘకాలిక ప్రణాళికలను ప్రజలకు వివరించడం కూడా కీలకమని చెబుతున్నారు.మొత్తంగా చూస్తే అమరావతి అంశం కేవలం రాజకీయ చర్చకు మాత్రమే పరిమితం కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో ముడిపడి ఉంది. అందువల్ల రాజకీయ విభేదాల కంటే అభివృద్ధి, స్థిరత్వం, ప్రజల విశ్వాసానికి ప్రాధాన్యం ఇచ్చే నిర్ణయాలే రాష్ట్ర భవిష్యత్తుకు మరింత ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి వర్సెస్ మావిగన్ చర్చ తెరపైకి వచ్చింది. 2029 ఎన్నికల్లో మావిగన్ ఎజెండాతో ప్రజల్లోకి వెళతామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వ్యాఖ్యలతో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. కూటమి పార్టీలు కూడా అప్పుడు మూడు రాజధానులు, ఇప్పుడు మావిగన్ పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్నారని జగన్‌కు కౌంటర్ ఇస్తున్నాయి. తాజాగా అమరావతి వర్సెస్ మావిగన్ అంశంపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు. ఈ రెండు అంశాలపై తన అభిప్రాయాలను చెప్పుకొచ్చారు. టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మాత్రమేనని చెబుతోందని.. వైఎస్సార్‌సీపీ మావిగన్ అంటోందని.. ఒక బాధ్యత కలిగిన ఒక పౌరుడిగా రెండు రాజకీయపార్టీలు చేస్తున్న భిన్న అర్థరహిత వాదనలు చూసిన తర్వాత తన అభిప్రాయాలను అందరితో పంచుకుంటున్నాను అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధానిని ఎక్కడ ఏర్పాటుచేయాలనే అంశంపై గతంలో శివరామకృష్ణన్ కమిటీ ఇచ్చిన నివేదికను వీరంతా ఎందుకు పక్కన పెట్టారని ప్రశ్నించారు విజయసాయిరెడ్డి. 2014లో రాష్ట్ర విభజన జరిగిందని.. 12 ఏళ్లు అవుతున్నా సరే ఇంకా రాజధాని ఎక్కడ ఉండాలనే చర్చ జరుగుతోందని.. ఇది అందరూ సిగ్గుపడాల్సిన విషయమన్నారు. రాష్ట్రం విడిపోయిన 15 ఏళ్ల తర్వాత.. అంటే 2029లో మరోసారి సార్వత్రిక ఎన్నికలు రానున్నాయని.. ఆ ఎన్నికల్లో కూడా రాజధాని ఎక్కడ ఉండాలో ప్రజలు మరోసారి నిర్ణయించాలా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో రాజధాని పేరుతో చేస్తున్న ఈ పొలిటికల్ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ఆపేయాల్సిన బాధ్యత అన్ని పార్టీల మీదా ఉందా? లేదా? అన్నారు.అమరావతిలో మొదటి విడతలో ల్యాండ్ పూలింగ్‌కు రైతులకు భూములు ఇచ్చారని.. కానీ ఇప్పటికీ వారికి ప్లాట్లు అప్పగించలేదని, అసలు కేటాయింపులు చేయలేదని.. దీనిని ఎలా సమర్థించుకుంటారని.. లక్ష ఎకరాలు రాజధానికి ఏం చేసుకుంటారని ప్రశ్నించారు విజయసాయిరెడ్డి. వీజీటీఎం కాన్సెప్ట్ (విజయవాడ?గుంటూరు?తెనాలి?మంగళగిరి) విభజన చట్టంలోనే ఉందని.. ఈ ప్రాంతం అంతటికీ రాజధాని భవనాలను విస్తరిస్తే అందులో పోయేది ఏం ఉంటుందని ప్రశ్నించారు విజయసాయి.ప్రధానంగా రాజధాని నిర్మాణం పేరుమీద అవినీతి జరుగుతోందని.. కూటమి ప్రభుత్వం రాజధాని కోసం ఏకంగా రూ.50 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నార విజయసాయి. అమరావతిలో జరుగుతున్న ప్రతి నిర్మాణంలో భారీగా నిర్మాణ వ్యయాన్ని పెంచి చూపించారని ఆరోపించారు. దీన్ని బట్టి రాజధానిలో అవినీతికి పథకం వేస్తున్నారని.. అందుకే అమరావతి అనే అందమైన పేరు పెట్టారన్నారు. అమరావతిని దేవతల రాజధాని అంటూ బ్రహ్మాండమైన అబద్ధపు బ్రాండింగ్ ఇచ్చారన్నారు. నేరుగా అధికారంలో ఉన్న వారు ఈ దేవతల రాజధాని బ్రాండింగ్ వాడుకుంటూ 25 నుంచి 30 శాతం డబ్బును లంచాలుగా తీసుకుంటున్నారని ఆరోపించారు. వాస్తవానికి అమరావతిలో ఉన్న అమరేశ్వరుడి ఆలయం, బుద్ధ విగ్రహం ఉన్న అమరావతికి.. ఇప్పుడు నిర్మాణం చేస్తున్న బిల్డింగులు ఉన్న ప్రాంతం 50 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. అమరావతి దైవ క్షేత్రం, కృష్ణమ్మ ప్రవహిస్తున్న క్షేత్రం అయితే.. ఈ అమరావతి అవినీతి పారుతున్న క్షేత్రం అని ఘాటుగా స్పందించారు.'అమరావతి బిల్డింగుల నిర్మాణానికి ఏకంగా రూ 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పుడు అందులో 25?30 శాతం అవినీతికి ఆస్కారం కనిపిస్తున్నప్పుడు.. ఈ అవినీతిని మనమంతా ప్రజలుగా మొదట ప్రశ్నించాలి. అంటే ఇది దాదాపు 15 వేల కోట్ల లంచాల మేతకు వేసిన పథకం. మరి ఈ విషయాన్ని వదిలేసి మావిగన్ అనటం వల్ల ప్రయోజనం ఏమిటి? మరో మూడేళ్ళలో జరిగిపోయే నిర్మాణాలన్నీ ఏం చేద్దాం? రాజధానిని నిర్మించటం అంటే అవినీతికి బాగా ఆస్కారం ఉన్న బిల్డింగులు ఏ పార్టీ కట్టాలి... ఎంత కమీషన్లు కొట్టాలి అన్నది కాదు కదా?. కాబట్టి, అమరావతి పేరిట జరుగుతున్న అవినీతి యజ్ఞాన్ని ప్రజలందరి తరఫున ప్రశ్నిస్తూ, ఎస్కలేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో అవినీతిని సవాలు చేస్తూ త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాను' అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

# మావిగన్ పై ధర్మాన ఆగ్రహం..

శ్రీకాకుళం, జూలై 4, రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగారు కొందరు నాయకులు. కానీ ఏపీలో రాజకీయాలు మారిపోవడంతో వారి బాధ అంతా కాదు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రస్థాయి నేతలుగా చలామణి అయ్యారు. చాలా స్వేచ్ఛగా రాజకీయాలు చేశారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంట్రీ తో చాలామంది నేతల తలరాతలు మారిపోయాయి. రాజకీయాల్లో ఉన్నామంటే ఉన్నాం అన్నట్టు వారి వ్యవహార శైలి ఉంది. పదవులు సైతం ఉన్నా అధికారం వెలగబెట్టలేని పరిస్థితి వారిది. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలతో వారు సతమతం అవుతున్నారు. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో పలుచన అవుతున్నారు. రాజధానుల అంశానికి సంబంధించి జగన్మోహన్ రెడ్డి వైఖరితో విసిగి వేసారి పోతున్నారు కొంతమంది సీనియర్లు. అటువంటి వారిలో ధర్మాన ప్రసాద రావు ముందుంటారు. జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలకు వ్యతిరేకంగా ఉండే ధర్మాన.. అదే జగన్మోహన్ రెడ్డి కింద పని చేయాల్సి వచ్చింది. ప్రత్యామ్నాయం లేకపోవడంతో జగన్ విధానాలను సమర్థించాల్సి వచ్చింది. ఇప్పుడు అవే చేటు తెస్తున్నాయి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో మంత్రిగా వ్యవహరించారు ధర్మాన ప్రసాదరావు. తొలి మూడేళ్లు ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. దీంతో మౌనమునిగా మారిపోయారు. మంత్రి పదవి ఇచ్చేసరికి యాక్టివయ్యారు. జగన్మోహన్ రెడ్డి మంచితనాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆయనకు విశాఖ పాలన రాజధాని అస్త్రం దొరికింది. గ్రామాల్లో ఏకంగా సభలు ఏర్పాటు చేసి జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర కోసం విశాఖను రాజధానిగా చేర్చారని.. ఆయన రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలను నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కానీ ప్రజలు ఆ మాటలను విశ్వసించలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించలేదు.అయితే జగన్మోహన్ రెడ్డి మావిగన్ స్టాండ్ తీసుకోవడంతో ధర్మాన ప్రసాదరావు లాంటివారు డిఫెన్స్ లో పడిపోయారు. వాస్తవానికి 2014 ముందు ధర్మాన ప్రసాదరావు కాంగ్రెస్ పార్టీ నేతగా ఉంటూ.. ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన చెప్పే మాటకు విశ్వాసం, విశ్వసనీయత ఉండేది. మంచి వాగ్దాటితో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపగల నాయకుడిగా పేరు ఉండేది. ఎప్పుడైతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి.. జగన్మోహన్ రెడ్డి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం.. అవి ఎప్పటికప్పుడు మారిపోతుండడంతో ధర్మాన ప్రసాదరావు వ్యక్తిత్వాన్ని డ్యామేజ్ చేసేలా చేశాయి. వాస్తవానికి ధర్మాన ప్రసాదరావు జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని విభేదిస్తారన్న కామెంట్ ఉంది. జగన్ వైఖరిని పెద్దగా ఇష్టపడరని కూడా అనుచర వర్గం చెబుతుంటారు. తప్పనిసరి పరిస్థితుల్లో.. గత్యంతరం లేని స్థితిలో జగన్ పంచన చేరారు అని కూడా కామెంట్స్ ఉన్నాయి. కానీ అదే జగన్ విధానాలను బలంగా బలపరిచి ధర్మాన ప్రసాదరావు మరింత బలహీనం అయ్యారు. విశాఖ రాజధాని విషయంలో అతి చేశానని.. మావిగన్ స్టాండ్ తో జగన్మోహన్ రెడ్డి దారుణంగా దెబ్బతీశారన్న ఆవేదనతో ఉన్నారట ధర్మాన. చూడాలి ధర్మాన ఎలా ముందుకు వెళ్తారో..

# విజయనగరంలో రియల్ జోరు...

విజయనగరం జూలై 4, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. మరి కొద్ది రోజుల్లోనే ప్రారంభోత్సవంతో జాతికి అంకితం చేయనున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. దాదాపు పనులన్నీ పూర్తి కావడంతో ప్రారంభోత్సవానికి ముస్తాబయింది. ఉత్తరాంధ్ర తలరాతను మార్చబోతోంది ఈ విమానాశ్రయం. అయితే ఎయిర్పోర్ట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. విజయనగరం జిల్లా సరిహద్దులతోపాటు భోగాపురం చుట్టుపక్కల పది కిలోమీటర్ల పరిధిలో భూములతో పాటు ఇళ్ల స్థలాలు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. రియల్ ఎస్టేట్ రంగంలో ఇన్వెస్టర్లు పెట్టుబడి పెట్టేందుకు భారీగా ముందుకు వస్తున్నారు.సాధారణంగా వెంచర్లలో ప్లాట్లు విక్రయిస్తుంటారు. కానీ భోగాపురంలో ఓపెన్ ప్లాట్ల వెంచర్ల స్థానంలో.. సరికొత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కమర్షియల్ విల్లా ప్రాజెక్టులు, లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు వెలుస్తున్నాయి. ఎయిర్పోర్ట్ కారిడార్ ఆనుకొని ఉన్న జాతీయ రహదారికి ఇరువైపులా.. వందల ఎకరాల్లో ఆధునిక టౌన్షిప్ ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. విమానాశ్రయ కార్యకలాపాలు ప్రారంభమైతే.. ఈ ప్రాంతం ఒక పెద్ద ఎకానమిక్ హబ్ గా మారనుంది. ప్రధానంగా ప్రీమియం నివాస గృహాలకు, కమర్షియల్ స్పేస్ కు డిమాండ్ విపరీతంగా పెరిగింది.ఉత్తరాంధ్రలో వలసలు ఎక్కువ. ఆపై చదువుకున్న వారు సైతం విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాలలో స్థిరపడిన వారు ఉన్నారు. అటువంటి వారంతా భోగాపురం పరిసర ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

# డీజీ రైతు బజార్లకు భారీ స్పందన

విశాఖపట్టణం, జూలై 4 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాంభించిన డీజీ రైతుబజార్లకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. డీజీ రైతు బజార్లలో నామమాత్రంగా డెలివరీ ఛార్జీల వసూలు చేస్తున్నారు. దీంతో వినియోగదారుల నుంచి ఆదరణ పెరుగుతోంది. జూన్ నెలలో ఆర్డర్లు 5,800 దాటాయి.. దీంతో నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో ఈ డీజీ రైతు బజార్లను విస్తరిస్తామని అధికారులు చెబుతున్నారు. విశాఖ మాత్రమే కాదు రాష్ట్రంలోని పలు నగరాలు, పట్టణాలలో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల కోసం వినూత్న ఆలోచన చేసింది.. ఇంటికే కూరగాయల్ని హోం డెలివరీ చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాలు, పట్టణాల్లో డీజీ రైతు బజార్లను ప్రారంభించింది. మార్కెటింగ్ శాఖ ప్రారంభించిన ఈ రైతు బజార్లకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. విశాఖపట్నం ఎంవీపీ కాలనీలో గతేడాది డిసెంబర్‌లో రైతు బజార్‌ను ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఆ తర్వాత మధురవాడ, గాజువాక, గోపాలపట్నం, నరసింహనగర్‌లో ఏర్పాటు చేశారు. నగరంలోని ఐదు డీజీ రైతుబజార్ల నుంచి జూన్ నెలకు సంబంధించి 5,800కుపైగా హోం డెలివరీలు చేశారు. నగరంలో కేవలం 10 నిమిషాల్లోనే కూరగాయలు చేరవేస్తుండటంతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది.డీజీ రైతు బజార్లలో తాజా, నాణ్యమైన కూరగాయలను ప్రజలు అందిస్తున్నారు. కూరగాయల్ని చేరవేసేందుకు డెలివరీ బాయ్స్‌ను నియమించారు.. రోజుకు 12 గంటల పాటూ సేవలు అందిస్తున్నారు. వీరికి నెలకు రూ.19 వేల జీతం ఇస్తున్నారు. డెలివరీ బాయ్స్ ఆర్డర్ రాగానే కూరగాయల్ని గ్రేడింగ్ చేసి హోం డెలివరీ చేస్తున్నారు. ఒకవేళ కూరగాయలు నాణ్యంగా లేకపోతే మళ్లీ మార్చి ఇస్తారు. దీంతో ప్రజల నుంచి ఆదరణ పెరిగిందని చెబుతున్నారు. ఈ డీజీ రైతు బజార్ల నుంచి ఐదు కిలో మీటర్ల వరకు మాత్రమే ఈ సేవలు అందిస్తున్నారు. అందుకే కేవలం 10 నిమిషాల్లోనే కూరగాయాలు వినియోగదారులకు అందుతున్నాయి.కూరగాయలు హోం డెలివరీ చేసినందుకు నామమాత్రపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఒక్కో ఆర్డర్‌కు కిలోమీటర్‌కు రూ.1 డెలివరీ ఛార్జ్.. హ్యాండ్లింగ్ ఛార్జీల కింద రూ.10 వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు రూ.100కు కూరగాయలు ఆర్డర్ పెడితే రూ.115 (రూ.100 కూరగాయలు+ఐదు కిలోమీటర్లకు రూ.5 డెలివరీ ఛార్జ్+హ్యాండ్లింగ్ ఛార్జ్ రూ.10) వసూలు చేస్తారు. ప్రతి రోజూ ఉదయం 7 నుంచి రాత్రి 7గంటల వరకు ఈ డీజీ రైతు బజార్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ప్రజల నుంచి మంచి ఆదరణ పెరగడంతో నగరంలోని మరికొన్ని చోట్ల రైతు బజార్లను విస్తరిస్తామని అధికారులు చెబుతున్నారు.

# డయాబెటిస్‌పై ఇవన్నీ అపోహలు మాత్రమే, నిజమని నమ్మొద్దు




డయాబెటిస్.. ఈ దీర్ఘకాలిక వ్యాధి బారిన పడితే దీన్ని వదిలించుకోవడం చాలా కష్టం. ఈ మధ్య చాలా మంది మధుమేహం బారిన పడుతున్నారు. దీన్ని నియంత్రణలో ఉంచుకోవడానికి రోగులు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. జీవితాంతం తీవ్ర ఇబ్బంది పెట్టే ఈ వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలంటే ముందుగానే దీని గురించి అవగాహన పెంచుకోవాలి. అలాగే ఈ వ్యాధి పట్ల నెలకొన్న అపోహల గురించి తెలుసుకోవడం కూడా ముఖ్యమే. మరి ఈ అపోహలేవో ఇప్పుడు తెలుసుకుందాం. చక్కెర తినకపోతే డయాబెటిస్ రాదు! అధిక చక్కెర తీసుకోవడం హానికరం కానీ ఇది డయాబెటిస్ కు దారి తీసే ఏకైక కారణం అని చెప్పడం తప్పు. టైప్ 1 మధుమేహం జెనెటిక్స్, ఇతర కారకాల వల్ల వస్తుంది. టైప్ – 2 మధుమేహం పేలవమైన లైఫ్ స్టైల్ వల్ల వస్తుంది. కేలరీలు అధికంగా ఉండే ఆహారం బరువు పెరగడానికి కారణం అవుతుంది. అధిక బరువు ఉండడం వల్ల టైప్ – 2 మధుమేహం వచ్చే అవకాశం పెరుగుతుంది ఇండియన్ టాయిలెట్ ఆ వెస్ట్రన్ టాయిలెట్.. మలబద్ధకం, పైల్స్ సమస్య రావొద్దంటే ఏది వాడాలి?ఇండియన్ టాయిలెట్ ఆ వెస్ట్రన్ టాయిలెట్.. మలబద్ధకం, పైల్స్ సమస్య రావొద్దంటే ఏది వాడాలి? మధుమేహం వస్తే ప్రాణాలేం పోవు! అలాగే మధుమేహం ప్రాణాంతకం కాదనే ఓ అపోహ ఉంటుంది. కానీ ఏ రకమైన మధుమేహం అయినా సరిగా నియంత్రణలో ఉంచుకోకపోతే ప్రాణాలకే ముప్పు రావచ్చు. ఆయుష్షు తగ్గి జీవితం నరకంగా మారవచ్చు. లావుగా ఉన్న వాళ్లకే డయాబెటిస్ వస్తుంది! లావుగా ఉన్న వాళ్లకి డయాబెటిస్ ఎక్కువగా వస్తుందని అనుకుంటారు. కానీ సన్నగా ఉన్న వారు కూడా చక్కెర వ్యాధి బారిన పడతారు ఊబకాయం అనేది టైప్ – 2కి లేదా ఇతర డయాబెటిస్ కు ప్రత్యక్ష కారణం కాదు. కానీ ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే సరైన బరువును మెయింటైన్ చేయాలి. అలాగే తప్పనిసరిగా వ్యాయామం చేస్తే మంచిది. సరైన వ్యాయామం, సరైన ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చు. వైద్యుల సూచన మేరకు మధుమేహ వ్యాధి గ్రస్తులు పలు రకాల పండ్లను తినొచ్చు. డయాబెటిస్ ఉన్న వాళ్లు వ్యాయామం చేయకూడదు! అన్ని రకాల మధుమేహం ఒకటేనని చాలా మంది భావిస్తారు. అన్నిటికీ ఒకే చికిత్స అని అనుకుంటారు. కానీ అది తప్పు. ఇక టైప్ 1, టైప్ 2, గెస్టేషనల్ డయాబెటిస్ వంటి రకరకాల మధుమేహ వ్యాధులు చాలా మందిని ప్రపంచ వ్యాప్తంగా వేధిస్తున్నాయి. టైప్ – 2 డయాబెటిస్ మన దేశంలో చాలా కామన్ అయిపోయింది. ఎక్కువ మంది ఈ వ్యాధతోనే బాధపడుతున్నారు. వెల్లుల్లిపాయలు, లవంగాలు ఇలా తింటే బెడ్‌పై రెండింతలు రాణించొచ్చు..వెల్లుల్లిపాయలు, లవంగాలు ఇలా తింటే బెడ్‌పై రెండింతలు రాణించొచ్చు.. ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ఈ వ్యాసాన్ని రాయడం జరిగింది. కచ్చితత్వానికి, విశ్వసనీయతకు ఎలాంటి హామీ ఇవ్వడం లేదు. ఃనీశ్రీటబనిఎ ఎవశ్రీబీణబీ ఈ వ్యాసానికి సంబంధించిన ఏ విషయాన్నీ నిర్ధారించడంలేదు. ఈ వ్యాసం ఉద్దేశం సమాచారం అందించడం మాత్రమే. ఏదైనా పాటించే ముందు సంబంధిత నిపుణుల సలహా తీసుకోగలరు.

## ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి!


ఒత్తిడి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని మనందరికీ తెలుసు. అయితే ఇది జుట్టు రాలే సమస్యలను కూడా కలిగిస్తుందని మీకు తెలుసా? సాధారణంగా, జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరికీ సాధారణ సమస్య. ప్రతి ఒక్కరూ కొన్నిసార్లు ఒత్తిడికి గురికావడం సాధారణం, అది పని లేదా కుటుంబం. ఆ సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రయత్నించండి. అవును, ఒత్తిడి మీ మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది లేదా మీ నిద్ర విధానాలను ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి మీ జుట్టు ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి!తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి! మీరు జుట్టు రాలడం సమస్యను ఎదుర్కొంటుంటే, జుట్టును తిరిగి పెంచడంలో మీకు సహాయపడే కొన్ని హోం రెమెడీస్ ఇక్కడ ఉన్నాయి. ఒత్తిడి వల్ల వచ్చే జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు తిరిగి పెరగాలంటే ఏం చేయాలో ఈ కథనంలో తెలుసుకోండి. ఒత్తిడి మరియు జుట్టు నష్టం జుట్టు రాలడం అనేది అనేక విధాలుగా ఒత్తిడికి సంబంధించినదని తెలిస్తే మీరు ఆశ్చర్యపోవచ్చు. ఒత్తిడిఅనే పరిస్థితిని కలిగిస్తుంది. ఇది ఒక రకమైన జుట్టు రాలడాన్ని సూచిస్తుంది. ఇది చాలా నెలలు జుట్టు రాలడానికి దారితీస్తుంది. అలోపేసియా అరేటా అలోపేసియా అరేటా అనేది తలపై మరియు శరీరంలోని ఇతర భాగాలపై జుట్టు రాలడానికి కారణమవుతుంది. ఒత్తిడి స్వయం ప్రతిరక్షక ప్రతిచర్యను ప్రేరేపిస్తుంది కాబట్టి, ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఏ రాశివారు ఏ విషయాల్లో ఒత్తిడికి గురవుతారంటే?ఏ రాశివారు ఏ విషయాల్లో ఒత్తిడికి గురవుతారంటే? ఒత్తిడి కొన్ని రకాల జుట్టు రాలడాన్ని పెంచుతుంది. మీకు ఆండ్రోజెనెటిక్ అలోపేసియా (మగ లేదా ఆడ బట్టతల) లేదా పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (ఖఅూూ) వంటి హార్మోన్ లేదా జన్యు సంబంధిత సమస్య ఉంటే, ఒత్తిడి పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. జుట్టును పాడు చేస్తుంది పెరిగిన ఒత్తిడి మీ జుట్టుకు హాని కలిగిస్తుంది. ఒత్తిడికి గురైనప్పుడు, మీరు మీ జుట్టును జాగ్రత్తగా చూసుకోరు. అలాగే జుట్టును లాగడం లేదా కట్టుకోవడం వల్ల జుట్టు మరింత దెబ్బతింటుంది. జుట్టు రాలడానికి దారితీసే ఇలాంటి ప్రవర్తనలకు దూరంగా ఉండాలి. కానీ, జుట్టు రాలడం అంతా ఒత్తిడికి సంబంధించినది కాదని నిపుణుడు పేర్కొన్నాడు. ఇతర అంతర్లీన వైద్య పరిస్థితులు లేదా జన్యుపరమైన అంశాలు కూడా మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. పురుషుల్లో వీర్యకణాల సంఖ్య తగ్గడానికి వీటిలో ఏదైనా ఒక కారణం కావచ్చు...!పురుషుల్లో వీర్యకణాల సంఖ్య తగ్గడానికి వీటిలో ఏదైనా ఒక కారణం కావచ్చు...! ఇంటి నివారణలు ఒత్తిడి-ప్రేరిత జుట్టు నష్టం కోసం ఖచ్చితమైన చికిత్స లేదు. కానీ జుట్టు రాలడానికి చికిత్సలు మరియు ఇంటి నివారణలు ఉన్నాయి. అవి మీ జుట్టు యొక్క స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. కొబ్బరి నూనె ఉపయోగించండి కొబ్బరి నూనెలో కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టుకు పోషణ మరియు తేమను అందిస్తాయి. మరియు ఇందులోని యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు మీ శిరోజాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. పొడి లేదా దెబ్బతిన్న జుట్టు ఉన్న మహిళలు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. నూనెను జుట్టు మరియు తలకు పట్టించి, కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై తేలికపాటి షాంపూతో జుట్టును కడగాలి. హెయిర్ డ్యామేజ్ తీవ్రతను బట్టి వారానికి ఒకటి లేదా రెండు సార్లు ఇలా చేయవచ్చు. కలబంద కలబందలో ఎంజైమ్‌లు ఉన్నాయి, ఇవి ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో మరియు స్కాల్ప్‌కు ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. సెన్సిటివ్ లేదా డ్రై స్కాల్ప్ ఉన్న మహిళలు కలబంద జెల్‌ను సహజ కండీషనర్‌గా ఉపయోగించవచ్చు. జెల్‌ను జుట్టు మరియు తలకు అప్లై చేసి, 10 నుండి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై తేలికపాటి షాంపూని ఉపయోగించి జుట్టును కడగాలి. కనీసం వారానికి ఒకసారి ఇలా చేయండి. అర్గన్ నూనె ఆర్గాన్ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు దెబ్బతినకుండా కాపాడుతుంది మరియు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. పొడి లేదా పొడి జుట్టు ఉన్న మహిళలు ఆర్గాన్ నూనెను లీవ్-ఇన్ కండీషనర్‌గా ఉపయోగించవచ్చని నిపుణులు



సిఫార్సు చేస్తున్నారు. జుట్టు చివర్లకు కొద్ది మొత్తంలో నూనె రాయండి, నెత్తిమీద చర్మాన్ని నివారించండి మరియు కావలసినప్పుడు జుట్టును విడదీయండి. ఉల్లిపాయ రసం ఉల్లిపాయ రసంలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. ఉల్లిపాయ రసాన్ని ఉపయోగించడానికి, కొన్ని ఉల్లిపాయ ముక్కలను కలపండి మరియు రసం తీయండి. దీన్ని నేరుగా మీ తలకు పట్టించి 30 నిమిషాల తర్వాత కడిగేయండి. స్కాల్ప్ మసాజ్ అనేది ఒత్తిడిని తగ్గించడానికి మరియు మీ జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడే గొప్ప మార్గం. ఇది మీ జుట్టుకు పోషణను అందిస్తుంది మరియు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది.

## విదేశీయులకు వింతగా అనిపించే మన దేశ ఆచారాలు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు కుల, మతాలతో సంబంధం లేకుండా వారి వారి సాంప్రదాయాలను, ఆచారాలను పాటిస్తుంటారు. అందులో కొన్ని మనకు చాలా వింతగా, విచిత్రంగా అనిపిస్తుంటాయి. కొన్ని ఆచారాలు చూస్తే ఇదేంటి ఇలా చేస్తున్నారు అని మనసులో అనిపిస్తుంది. అవి పాటించే వారికి కొత్తగా అనిపించకపోయినా, కొత్తగా చూసే వారికి వింతగా అనిపించడం సహజం. అలాంటి కొన్ని భారతీయ ఆచారాలను విదేశీయులు చూస్తే వింతగా ఫీలవ్వడం పక్కా. విదేశీయులకు వింతగా అనిపించే మన దేశ ఆచారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.కాళ్లను తాగి ఆశీస్సులు తీసుకోవడం: భారత దేశ వ్యాప్తంగా పాటించే ఆచారం ఇది. పెద్దల ఆశీస్సులు తీసుకోవడానికి వంగి వారి కాళ్లకు తాకుతాం. వాళ్లు మన తలపై చేయి పెట్టి దీవిస్తుంటారు. పెద్దలకు మనం ఇచ్చే గౌరవం కూడా. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఇలా కాళ్లు తాకి ఆశీర్వాదాలు అడుగుతాం. అయితే విదేశాల్లో ఇలా పెద్దలను ప్రత్యేకంగా గౌరవించే ఆచారం ఉండదు. మరి ఇది వారికి వింతగానే అనిపిస్తుంది కదా.. పెద్దలను పిలిచేటప్పుడు బంధుత్వం కలపడం: పెద్దలను పిలిచేటప్పుడు అంకుల్, ఆంటీ, తాత అంటూ సంబోధిస్తూ పిలవడం మనకు చాలా సహజం. వారితో ఎలాంటి బంధుత్వం లేకపోయినా, వారిని చూడటం అదే తొలిసారి అయినప్పటికీ అలా అంకుల్, ఆంటీ అని పిలవడం మనకు చిన్నప్పటి నుంచి అలవాటైన పిలుపు. తల్లిదండ్రులతో కలిసి ఉండటం: చాలా దేశాల్లో తల్లిదండ్రులతో కలిసి ఒకే ఇంట్లో ఉండటం అనేది ఉండదు. ఒక వయస్సు వచ్చాక పిల్లలు ఇల్లు వదిలి వెళ్లిపోతుంటారు. ప్రత్యేక సందర్భాల్లో, శుభకార్యాల వేళ మాత్రమే అందరూ కలుస్తుంటారు. భారత్ లో మాత్రం తల్లిదండ్రులతో కలిసి జీవించడం సహజం. నీటితో శుభ్రం చేసుకోవడం: చాలా దేశాల్లో టాయిలెట్‌కు వెళ్తే టాయిలెట్ పేపర్ వాడి శుభ్రం చేసుకుంటారు. భారత్ లో మాత్రం నీటిని వాడతారు. ఇక్కడ పేపర్లు వాడటం వింత, అక్కడి వారికి నీటిని వాడి శుభ్రం చేసుకోవడం వింత. కుల విధానం: భారత్ లో ఎన్నో మతాలు, ఆ మతాల్లో వివిధ కులాలు. విదేశాల్లో క్లాస్ సిస్టమ్ ఉంటుంది. కానీ క్యాస్ట్ సిస్టమ్ ఉండదు. మన దగ్గరు స్థాయి భేదం ఉండదు కానీ, కుల భేదం ఉంటుంది. పెద్దలు కుదిర్చిన పెళ్లిళ్లు: పెద్దలు పెళ్లి కుదర్చడం మన దగ్గర చాలా



సహజం. అయితే విదేశాల్లో కాదు. ఇంట్లో నుంచి బయటకు వచ్చిన పిల్లలు ఎవరికి నచ్చిన వారిని వాళ్లు చేసుకుంటారు. పెళ్లికి తల్లిదండ్రులను అతిథులుగా ఆహ్వానిస్తారు. ఈ మధ్య కాలంలో ప్రేమ పెళ్లిళ్లు పెరిగినప్పటికీ.. కుటుంబసభ్యుల అనుమతి కోసం ప్రయత్నించడం సహజం. ప్రేమ పెళ్లి కూడా పెద్దలకు నచ్చాలని భావిస్తాం. వాళ్లు ఒప్పుకుంటారా, లేదా అనేది వేరే విషయం. డ్రై డే: మన దగ్గర గాంధీ జయంతి రోజు, పెద్ద పెద్ద పండగల రోజు ప్రభుత్వ సెలవు ప్రకటిస్తుంది. కానీ ఆరోజు వైన్ షాపులకు కూడా సెలవు ఇస్తుంది. పబ్లిక్ హాలిడే రోజుల్లో మద్య నిషేధం మన దగ్గరే ఉంటుంది.

## ఇక నుంచి జుట్టు తడిగా ఉన్నప్పుడు ఈ తప్పులు చేయకండి...లేకపోతే త్వరలో బట్టతల వచ్చేస్తుంది...



జుట్టు సంరక్షణ చేయడం అంత తేలికైన పని కాదు. ముఖ్యంగా నేటి బిజీ జీవనశైలి, చెడు వాతావరణం మరియు కాలుష్యం జుట్టు ఆరోగ్యం మరియు పెరుగుదలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. దీని వల్ల చాలా మంది జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. జుట్టు రాలిపోయే సమస్యకు చాలా కారణాలున్నాయి. అంతే కాకుండా మనం చేసే కొన్ని పొరపాట్లు కూడా జుట్టుపై ప్రభావం చూపుతాయి. చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడు దువ్వెనను ఉపయోగిస్తారు. తడి జుట్టు అత్యంత బలహీనంగా ఉంటుందని మనందరికీ తెలుసు. తడి జుట్టుతో మనం తెలియకుండా చేసే తప్పులు జుట్టును దారుణంగా డ్యామేజ్ చేస్తాయి. ఆ తప్పులు ఏమిటో ఈ కథనంలో మీకు అందించాము. అది చదివి తెలుసుకొని మళ్ళీ ఆ తప్పులు చేయకండి. తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి!తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి! తడి జుట్టు దువ్వడం చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడే దువ్వుకుంటారు. ఇలా తడి జుట్టు మీద దువ్వెన వాడితే వెంట్రుకలు ఎక్కువగా పాడవుతాయి. కాబట్టి మీరు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మరియు జుట్టు రాలడాన్ని నివారించాలనుకుంటే, దువ్వే ముందు జుట్టు పూర్తిగా ఆరిపోయే వరకు వేచి ఉండండి. బన్ అర్ పోనీటైల్ చాలా మంది మహిళలు తలస్నానం చేసిన తర్వాత జుట్టును గట్టిగా కట్టుకుంటారు. ముఖ్యంగా పనికి వెళ్లే మహిళలు ఇలాంటి తప్పులు ఎక్కువ చేస్తుంటారు. తడి జుట్టును అల్లినప్పుడు, జుట్టు మరింత దెబ్బతింటుంది. కాబట్టి మళ్లీ ఈ తప్పు చేయవద్దు. లేదంటే జుట్టు గుబ్బలుగా రాలిపోతుంది. ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి!ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి! జుట్టు రుద్దడం తలస్నానం చేసిన తర్వాత మేము తరచుగా టవల్ తో జుట్టును ఆరబెట్టుకుంటాము. అయితే ఇకపై మీ జుట్టును అలా ఊడదీయకండి. ఎందుకంటే దీని వల్ల ఎక్కువ పగుళ్లు మరియు చిక్కులు ఏర్పడతాయి. మీరు మీ జుట్టును ఆరబెట్టాలనుకుంటే, మెత్తటి గుడ్డతో ఆరబెట్టండి. హెయిర్ డ్రైయర్ ఉపయోగించడం ఈ రోజుల్లో, చాలా మంది తమ జుట్టును ఆరబెట్టడానికి వారి ఇళ్లలో హెయిర్ డ్రయ్యర్‌ను కలిగి ఉన్నారు. జుట్టు ఆరబెట్టేది తడి జుట్టును ఆరబెట్టడానికి. కానీ ఈ హెయిర్ డ్రైయర్ నుండి వెలువడే వేడి గాలి బలహీనమైన స్థితిలో ఉన్న తడి జుట్టును దెబ్బతీస్తుంది. కాబట్టి వీలైనంత వరకు జుట్టును సహజంగా ఆరబెట్టండి. తడి జుట్టుతో నిద్రపోకూడదు చాలా మంది రాత్రిపూట స్నానం చేస్తారు. అలా తలస్నానం చేసే వారు పూర్తిగా ఆరకుండా తడి జుట్టుతో నిద్రపోతారు. మీరు ఇలా తడి జుట్టుతో నిద్రపోతే, దిండు ఎక్కువగా రుద్దుతుంది, తద్వారా అధిక జుట్టు డ్యామేజ్ అవుతుంది. తడి జుట్టు మీద హెయిర్‌స్ప్రేని నివారించండి తడి జుట్టు మీద ఎప్పుడూ ఉపయోగించకూడని ఉత్పత్తులలో ఇది ఒకటి. మీరు తడి జుట్టుపై హెయిర్‌స్ప్రేని ఉపయోగించినప్పుడు, ఫలితం కరకరలాడే, పొరలుగా ఉండే జుట్టు మరియు మీరు కోరుకునేది కాదు. కాబట్టి, ఆశించిన ఫలితాన్ని పొందడానికి హెయిర్‌స్ప్రేని వర్తించే ముందు మీ జుట్టు పూర్తిగా పొడిగా ఉందని నిర్ధారించుకోండి.

## లాలాజలంతో ప్రెగ్నెన్సీ టెస్ట్, ఉమ్మితో అమ్మతనం తెలుసుకోవచ్చు

ఇప్పటి వరకు ప్రెగ్నెన్సీ టెస్ట్ చేయించుకోవాలంటే మెడికల్ షాపుల్లో అందుబాటులో ఉండే ప్రెగ్నెన్సీ కిట్లతో యూరిన్ డ్రాప్ వేసి తెలుసుకునే సౌకర్యం ఉండేది. దాంతో పాటు రక్త పరీక్ష ద్వారా కూడా ప్రెగ్నెన్సీ టెస్ట్ చేయించుకోవచ్చు. తాజాగా శాస్త్రవేత్తలు నోటి లాలాజలంతో




ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునేలా వైద్యరంగంలో విప్లవాత్మకమైన కిట్ ను ఆవిష్కరించారు. ఈ కింట్ తాజాగా యూకేలో, ఐర్లాండ్ లో అందుబాటులోకి వచ్చింది. మరింత తేలికగా పరీక్ష చేసుకునే వీలు: ఇలా లాలాజలంతో ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునే కిట్ రావడం ప్రపంచంలోనే ఇది తొలిసారి. ఇప్పటి వరకు మూత్రం లేదా రక్తంతోనే ప్రెగ్నెన్సీ వచ్చిందో లేదో నిర్ధారించేవారు. ఈ కొత్త కిట్ అందుబాటులోకి రావడంతో మరింత తేలికగా ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునే అవకాశం వచ్చింది. ఇది సాంప్రదాయ పరీక్షలకు ప్రత్యామ్నాయంగా మారబోతోందని సదరు సంస్థ చెబుతోంది. ఈ రాశుల వాళ్లు రొమాన్స్ లో కింగులు, క్వీనులు – అలాంటి వారిని పెళ్లి చేసుకుంటే జీవితం సూపరో సూపర్!ఈ రాశుల వాళ్లు రొమాన్స్ లో కింగులు, క్వీనులు – అలాంటి వారిని పెళ్లి చేసుకుంటే జీవితం సూపరో సూపర్! జెరూసలేంకు చెందిన స్టార్టప్ కంపెనీ తయారీ: ఈ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ ను జెరూసలేంకు చెందిన సాలిగ్నోస్టిక్స్ అనే స్టార్టప్ కంపెనీ అభివృద్ధి చేసింది. ఇది కరోనా టెస్టింగ్ కిట్ లను తయారు చేయడానికి ఉపయోగించే సాంకేతికతపై ఆధారపడి తయారు చేసినట్లు కంపెనీ పేర్కొంది. ఈ ప్రత్యేకమైన కిట్ ను ఎప్పుడైనా, ఎక్కడైనా సులభంగా వాడే వీలు ఉంటుంది. ఈ కిట్ ను తయారు చేసిన సంస్థ దాదాపు 300 మందిపై క్లినికల్ ట్రయల్స్ చేసినట్లు వెల్లడించింది. 5 నుంచి 15 నిమిషాల్లోనే ఈ కిట్ ఫలితం చూపిస్తుందని తయారీ సంస్థ వెల్లడించింది. ఈయూలో మార్కెట్ కోసం ఇప్పటికే అనుమతి లభించగా.. ఎఫ్‌డీఏ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపింది. థర్మామీటర్‌లా నోట్లో పెట్టుకుంటే చాలు: ఈ ప్రెగ్నెన్సీ కిట్ ను థర్మామీటర్ లా నోట్లు పెట్టుకోవాలి. కింట్ లో వచ్చే స్టిక్ ను నోట్లో పెట్టుకుని కాసేపు ఉంచితే అది లాలాజలాన్ని సేకరిస్తుంది. ఆ తర్వాత దానిని ప్లాస్టిక్ ట్యూబ్ కు బదిలీ చేస్తుంది. అక్కడ బయోకెమికల్ రియాక్షన్ జరుగుతుంది. అనంతరం ఫలితాన్ని వెల్లడిస్తుంది. పిండం అభివృద్ధి చెందడానికి గర్భశయాన్ని సిద్ధం చేయడంలో సహాయపడే ప్రత్యేకమైన హార్మోన్ అయిన ష్ట్రఅఉ(హ్యూమన్ కోరియోనిక్ గోనాడోట్రోపిన్)ని గుర్తించే సాంకేతికతపై ఈ పరీక్ష ఆధారపడి ఉంటుందని సాలిగ్నోస్టిక్స్ కంపెనీ వెల్లడించింది. కచ్చితత్వం ఎంతంటే..: లాలాజలంతో ప్రెగ్నెన్సీ నిర్ధారించే ఈ కిట్ 95 – 97 శాతం కచ్చితత్వంతో ఫలితాన్ని చూపిస్తుందని తయారీ కంపెనీ పేర్కొంది. సాధారణ యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్లు 99 శాతం కచ్చితత్వంతో ఫలితాన్ని చూపిస్తుంది. అయితే ఈ యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ల కచ్చితత్వం.. ఏ సమయంలో టెస్ట్ చేసుకుంటున్నారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది.




# ఎక్స్‌ట్రా టైం థ్రిల్లర్.. కేప్ వెర్డ్‌పై 3-2 గోల్స్ తేడాతో గెలిచిన అర్జెంటీనా

కేప్ వెర్దే: ఆఖరి నిమిషంలో అర్జెంటీనా గట్టెక్కింది. ఫిఫా వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లో తొలి సారి ఎంట్రీ ఇచ్చిన కేప్ వెర్దే.. రౌండ్32 మ్యాచ్‌లో అర్జెంటీనాను వణకించింది. కానీ ఎక్స్‌ట్రా టైం మ్యాచ్‌లో.. అర్జెంటీనా 3-2 గోల్స్ తేడాతో విజయం సాధించి రౌండ్16లోకి ప్రవేశించింది. 111వ నిమిషంలో డిన్నే బోర్స్ చేసిన సెల్ఫ్ గోల్‌తో డిఫెండింగ్ చాంపియన్ చివరి నిమిషంలో ఊపిరి పీల్చుకున్నది. ఫిఫా ర్యాంకింగ్స్‌లో 64వ స్థానంలో ఉన్న కేప్ వెర్దే.. రెండు సార్లు అర్జెంటీనాతో సమంగా నిలిచింది. నిర్ణీత 90 నిమిషాల ఆట ముగిసే వరకు రెండు జట్లు 1-1 గోల్స్‌తో సమంగా ఉన్నాయి. దీంతో మ్యాచ్ ఎక్స్‌ట్రా టైంలోకి వెళ్లింది.అయితే 92వ నిమిషంలో లిసాండ్రో మార్టినేజ్ ఓ అద్భుతమైన గోల్‌తో అర్జెంటీనాకు ఆధిక్యాన్ని ఇచ్చాడు. కానీ కేప్ వెర్దే ప్లేయర్ సిడ్నీ లోప్స్ కాబ్రల్.. టోర్నీలోనే స్టన్నింగ్ గోల్ కొట్టాడు. 103వ నిమిషంలో అద్భుతమైన షాట్‌తో గోల్‌కీపర్ ఎమిలియానో మార్టినేజ్ మీదు నుంచి బంతిని గోల్ పోస్టులోకి కొట్టేశాడు. దీంతో రెండు జట్లు 2-2 గోల్స్‌కు చేరుకున్నాయి. మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు వెళ్లుందనుకున్న తరుణంలో కేప్ వెర్దే ప్లేయర్ డైనీ బోర్స్ 111వ నిమిషంలో సెల్ఫ్ గోల్ కొట్టడంతో అర్జెంటీనా గెలుపు సునాయాసమైంది. కానీ మూడోసారి కేప్ వెర్దే మరో గోల్ చేయలేకపోయింది.మియామీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఫుట్‌బాల్ అభిమానులు అర్జెంటీనా వైపు చీర్స్ కొట్టారు. ఈ మ్యాచ్‌లో స్టార్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ 29వ నిమిషంలో గోల్ చేసి తొలుత అర్జెంటీనాకు లీడ్ అందించాడు. దీంతో ప్రపంచ కప్ టోర్నీలో మెస్సీ కొట్టిన గోల్స్ సంఖ్య 20కి చేరుకున్నది. అర్జెంటీనా తన అనుభవంతో గెలిచినా.. ఈ టోర్నీలో మాత్రం కేప్ వెర్దే పెను సంచలనం నమోదు చేసింది. తొలిసారి వరల్డ్‌కప్ ఆడుతున్న ఆ చిన్న దేశం.. నాకౌట్‌కు చేరుకున్నది. గ్రూప్ స్టేజ్‌లో స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌లో కేప్ వెర్దే గోల్ కీపర్ వోజిన్హా అద్భుతమైన స్కిల్స్‌ను ప్రదర్శించాడు. ఆ మ్యాచ్ డ్రా కావడంతో అతన్ని హీరోగా పోల్చారు.40 ఏళ్ల గోల్‌కీపర్ వోజిన్హా.. ప్రీ క్వార్టర్స్‌లోనూ మెస్సీ కొట్టిన రెండు షాట్లను చాకచక్యంగా అడ్డుకున్నాడు. ఇక అర్జెంటీనా జట్టులో మెస్సీతో పాటు మార్టినేజ్ ఇంకా రాటుదేలిపోతున్నారు. కేప్ వెర్దే ఓడినా.. ప్రపంచ ఫుట్‌బాల్ అభిమానుల మనసును ఆ దేశం గెలుచుకున్నది. రౌండ్16 మ్యాచ్‌లో ఈజిప్ట్‌తో అర్జెంటీనా ఆడనున్నది.



# ఈ పేరు గుర్తు పెట్టుకోండి.. కాబో వెర్డ్‌పై అశ్విన్ ప్రశంసలు

ఫిఫా ప్రపంచ కప్ 2026లో కాబో వెర్డ్ సంచలన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించింది. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను వణికించింది. అతికష్టం మీద కాబో వెర్డ్‌పై 3-2 తేడాతో అర్జెంటీనా గెలిచింది. కాబో వెర్డ్ ఆటతీరు ఫుట్‌బాల్ అభిమానులనే కాదు.. క్రీడా ప్రపంచాన్ని కూడా ఆకట్టుకుంటుంది. రౌండ్ ఆఫ్ 32లో పోరాడి ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించినప్పటికీ.. ఆ దేశ ప్లేయర్లపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఆ జట్టుపై టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ప్రశంసల జల్లు కురిపించాడు.'కాబో వెర్డ్.. ఇకపై ఏం జరిగినా.. ఈ పేరును మాత్రం గుర్తుంచుకోండి. ఈ ప్రపంచ కప్‌లో ఆ జట్టు చూపించిన పోరాట పటిమ, ప్రదర్శన అద్భుతం' అంటూ అశ్విన్ ఎక్స్‌లో పేర్కొన్నాడు. ప్రస్తుతం అశ్విన్ పెట్టిన ఆ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. అరంగేట్ర ప్రపంచ కప్‌లోనే కాబో వెర్డ్ అంచనాలకు మించి రాణించింది. యూరోపియన్ ఛాంపియన్ స్పెయిన్‌ను గోల్స్ లేకుండా నిలువరించడంతో పాటు సౌదీ అరేబియా, ఉరుగ్వేతో డ్రా చేసుకుని నాకౌట్ దశకు చేరుకుంది. రౌండ్ ఆఫ్ 32లో స్టార్ ప్లేయర్ మెస్సి సారథ్యంలోని అర్జెంటీనాకు గట్టి పోటీనిచ్చింది. 3-2 తేడాతో ఓడి టోర్నీ నిష్క్రమించినా.. తమ పోరాట పటిమతో ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది.అర్జెంటీనాతో మ్యాచ్‌లో కాబో వెర్డ్ ప్లేయర్ లోపెస్ కబ్రాల్ వేసిన గోల్ ఫుట్‌బాల్ ప్రపంచాన్నే మంత్రముగ్ధులను చేసింది. డిఫెండింగ్ ఛాంపియన్లనే వణికించిన ఈ గోల్‌ను 'గోల్ ఆఫ్ ది టోర్నమెంట్'గా అభివర్ణిస్తున్నారు. తొలి భాగంలో మెస్సి గోల్‌తో అర్జెంటీనా ఖాతా తెరిచింది. అనంతం గంట మార్క్‌కు సమీపంలో డెరోయ్ దువార్డే గోల్ చేసి కాబో వెర్డ్‌కు సమం చేశాడు. నిర్ణీత సమయంలో స్కోరు 1-1తో ముగియడంతో మ్యాచ్ అదనపు సమయానికి చేరుకుంది.ఎక్స్‌ట్రా టైమ్ ప్రారంభమైన వెంటనే లిసాండ్రో మార్టినెజ్ గోల్‌తో అర్జెంటీనా మరోసారి ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే కొద్ది నిమిషాలకే సిడ్నీ లోపెస్ కబ్రాల్ అద్భుతమైన రాకెట్ షాట్‌ను టాప్ కార్నర్‌లోకి పంపి స్కోరును 2-2తో సమం చేశాడు. కబ్రాల్ కొట్టిన ఈ గోల్‌కు మెస్సి సహా అర్జెంటీనా ఆటగాళ్లు సైతం క్షణం పాటు విస్తుపోయారు. దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చివరికి మెస్సి తీసిన కార్నర్‌ను క్రిస్టియన్ రొమెరో హెడ్డర్‌గా మలచగా, బంతి డినే బోర్జెస్‌కు స్వల్పంగా తాకి స్వీయ గోల్‌గా మారింది. అదే అర్జెంటీనాకు 3-2 తేడాతో విజయాన్ని అందించింది.





# మెస్సి ఖాతాలో మరో అరుదైన ఘనత



ఫిఫా ప్రపంచ కప్ 2026లో అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి రికార్డుల వేట కొనసాగుతోంది. కాబో వెర్డ్‌పై 3-2 తేడాతో అర్జెంటీనా విజయం సాధించి రౌండ్ ఆఫ్ 16కు అర్హత సాధించిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో మెస్సి రెండు అరుదైన ఘనతలను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో ఫుట్‌బాల్ దిగ్గజం డిగో మారడోనా రికార్డును అధిగమించాడు.కాబో వెర్డ్‌తో పోరులో మెస్సి గోల్ కొట్టాడు. దీంతో ప్రపంచ కప్ కెరీర్‌లో అతడి మొత్తం అసిస్ట్స్ సంఖ్య 9కి చేరింది. ప్రపంచ కప్ చరిత్రలోనే అత్యధిక అసిస్ట్స్ చేసిన మారడోనా(8) రికార్డును మెస్సి బద్దలు కొట్టాడు. అలాగే 29వ నిమిషంలో అద్భుత గోల్ చేసి అర్జెంటీనాకు ఆధిక్యం అందించిన మెస్సి.. వరుసగా ఎనిమిది ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో గోల్ చేసిన తొలి ఆటగాడిగా నిలిచాడు.ఈ గోల్‌తో మెస్సి ప్రపంచ కప్‌ల్లో మొత్తం గోల్స్ సంఖ్య 20కు చేరుకుంది. అంతేకాదు, రెండు వేర్వేరు ప్రపంచ కప్ టోర్నీల్లో ఏడేసి గోల్స్ చేసిన తొలి ఫుట్‌బాలర్‌గా కూడా మరో అరుదైన రికార్డు నెలకొల్పాడు. 2022 ఖతార్ ప్రపంచ కప్‌లో ఏడు గోల్స్ చేసిన మెస్సి.. ప్రస్తుతం జరుగుతున్న 2026 ప్రపంచ కప్‌లోనూ ఇప్పటికే ఏడో గోల్ నమోదు చేశాడు. దీంతో గోల్డెన్ బూట్ రేసులోనూ అతడు అగ్రస్థానంలో నిలిచాడు. కాబో వెర్డ్‌పై విజయంతో అర్జెంటీనా ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించింది. అక్కడ ఈజిప్ట్‌తో తలపడనుంది. అద్భుతంగా పోరాడినప్పటికీ ఓడిన కాబో వెర్డ్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.


# ఇన్‌స్టాగ్రామ్‌లో ఆసక్తికర పోస్టు పెట్టిన వైభవ్ సూర్యవంశీ




లండన్: డ్యాషింగ్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ టీమిండియా అరంగేట్రం ఎప్పుడు అవుతుందా అన్న టెన్షన్ నెలకొన్నది. అయితే దానికి తగినట్లు ఆ టీనేజ్ క్రికెటర్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆసక్తికర పోస్టు పెట్టారు. ఇవాళ ఇంగ్లండ్‌తో రెండో టీ20 జరగనున్న నేపథ్యంలో.. వైభవ్ సూర్యవంశీ తన ఇన్‌స్టా స్టోరీలో న్యూ చాప్టర్ అన్న కామెంట్ పెట్టారు. కొత్త అధ్యాయం మొదలవ్వబోతున్నట్లు ఓ సంకేతాన్ని ఇచ్చాడతను. అయితే ఆ ఇన్‌స్టా స్టోరీ పోస్టుతో .. ఇంగ్లండ్‌తో జరిగే రెండో టీ20లో వైభవ్ అరంగేట్రం చేస్తాడన్న ఊహాగానాలు బలపడ్డాయి. టీమిండియా జెర్సీలో సూర్యవంశీ దర్శనమిస్తాడని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. సీనియర్ల జట్టులో వైభవ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు ఆ మెసేజ్ ఉందని క్రికెట్ అభిమానులు అంచనా వేస్తున్నారు.వైభవ్ అరంగేట్రంపై బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కల్ కీలక విషయాలు చెప్పారు. నెంబర్ వన్ బ్యాటర్ అభిషేక్ శర్మ.. లేదా వరల్డ్‌కప్ హీరో సంజూ శాంసన్‌ను తప్పించి.. సూర్యవంశీని తొందరపడి తీసుకురాలేమని అన్నారు. శుక్రవారం జరిగిన ప్రెస్‌మీట్‌లో మోర్కెల్ మాట్లాడుతూ.. అభిషేక్, సంజూ టాప్ ప్లేయర్లు అని, ఆటగాళ్లకు మద్దతు ఇవ్వడమే కోచింగ్ సిబ్బంది కర్తవ్యమని, మరో వైపు యువ క్రికెటర్ తలుపు తడుతున్నాడని, అది కూడా ఆసక్తికరమే అని, ఆ ఇద్దరే కాదు, యావత్ జట్టు సభ్యులకు మద్దతు ఇవ్వాలని అన్నాడు.

# కళ్లు చెదిరే గోల్ కొట్టిన కేప్ వెర్దే ప్లేయర్.. షాకైన మెస్సీ బృందం

మియామి: ఈ యేటి ఫిఫా వరల్డ్‌కప్‌లో ఆఫ్రికా దేశం కేప్ వెర్దే .. గ్రూపు దశలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇక ఇవాళ రౌండ్32 మ్యాచ్‌లోనూ డిఫెండింగ్ చాంపియన్ అర్జెంటీనాకు చుక్కలు చూపించింది. మెస్సీ నేతృత్వంలోని అర్జెంటీనా ఈ మ్యాచ్ గెలిచేందుకు తీవ్రంగా కష్టపడింది. కేప్ వెర్దే ఈ మ్యాచ్‌లో విరోచిత పోరాటం చేసింది. ఎక్స్‌ట్రా టైంలో ఆ దేశ ప్లేయర్ సిడ్నీ లోప్స్ కాబ్రలస్టన్నింగ్ గోల్ కొట్టి .. అర్జెంటీనా ప్లేయర్లకు ఊహించని షాక్ ఇచ్చాడు. తొలుత నిర్ణీత 90 నిమిషాల వరకు రెండు జట్లు 1-1 గోల్స్ తో సమంగా నిలిచాయి.అయితే ఎక్స్‌ట్రా టైంలో ముందు అర్జెంటీనా ఓ గోల్ చేసి 2-1 ఆధిక్యాన్ని సాధించింది. కానీ అర్జెంటీనా ఆశలపై కాబ్రల్ నీళ్లు చల్లాడు. కళ్లు చెదిరే రీతిలో అతను కార్నర్ గోల్ కొట్టాడు. దీన్ని గోల్ ఆఫ్ టోర్నమెంట్‌గా నిపుణులు భావిస్తున్నారు. బాక్సు ఎడ్జ్ నుంచి కొట్టిన ఆ షాట్‌కు బంతి కర్వ్ తీసుకుని టాప్ కార్నర్ దిశగా గోల్ పోస్టులోకి వెళ్లింది. ఊహించని రీతిలో కాబ్రల్ గోల్ చేయడంతో మెస్సీ బృందం ఖంగుతిన్నది.టాప్ కార్నర్ గోల్‌తో ఒక్కసారిగా అర్జెంటీనాకు కాబ్రల్ షాకిచ్చాడు. అయితే ఈ టోర్నీలో ఇప్పటి వరకు ఇదే అత్యుత్తమ గోల్ అన్న అభిప్రాయాలు ప్రస్తుతం వ్యక్తం అవుతున్నాయి. పసికూనగా ఎంట్రీ ఇచ్చిన కేప్ వెర్దే.. ఎవరూ అంచనా వేయని రీతిలో ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టింది. కానీ రౌండ్32 మ్యాచ్‌లో చివరి నిమిషంలో అర్జెంటీనా 3-2 గోల్స్ తేడాతో నెగ్గి క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది.



# వింబుల్డన్ 2026: ఫెదరర్ రికార్డును సమం చేసిన జకోవిచ్

టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ వింబుల్డన్‌లో మరో చారిత్రక ఘనత సాధించాడు. ఫ్రాన్స్‌కు చెందిన ఆర్థర్ రిండర్‌క్నెక్‌పై మూడో రౌండ్‌లో 7-5, 6-4, 1-6, 7-6తో విజయం సాధించాడు. అయితే జకోవిచ్‌కు వింబుల్డన్ టోర్నీలో ఇది 105వ సింగిల్స్ మ్యాచ్ విజయం కావడం విశేషం. ఈ క్రమంలో పురుషుల విభాగంలో అత్యధిక విజయాలు సాధించిన రోజర్ ఫెదరర్ రికార్డును జకోవిచ్ సమం చేశాడు. మహిళల విభాగంలో మార్టినా నవ్రతిలోవా 120 సింగిల్స్ విజయాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.ఫ్రాన్స్‌పై విజయంతో జకోవిచ్ నాలుగో రౌండ్‌కు అర్హత సాధించాడు. కాగా వింబుల్డన్‌లో 7 టైటిళ్లు సాధించిన జకోవిచ్.. ఫెదరర్ ఎనిమిది టైటిళ్ల రికార్డును కూడా సమం చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు. కాగా ఫెదరర్ రికార్డు గురించి మ్యాచ్ అనంతరం జకోవిచ్ మాట్లాడాడు. '105 విజయాలతో ఫెదరర్ రికార్డును సమం చేయడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. అయితే 106వ విజయం కోసం మా ఇద్దరి మధ్య మ్యాచ్ నిర్వహించాలని వింబుల్డన్ నిర్వాహకులను కోరుతున్నా' అంటూ జకోవిచ్ సరదాగా వ్యాఖ్యానించాడు.నాలుగో రౌండ్‌లో జకోవిచ్.. రష్యా క్వాలిఫయర్ రోమన్ సఫియులిన్‌తో తలపడనున్నాడు. మరోవైపు డిఫెండింగ్ ఛాంపియన్ యానిక్ సినర్ 6-4, 6-3, 6-4తో జన్సన్ బ్రూక్స్‌బైను ఓడించి ప్రిక్వార్టర్స్‌కు చేరుకున్నాడు. తదుపరి మ్యాచ్‌లో జపాన్ క్వాలిఫయర్ షింటారో మొచిజుకిని ఎదుర్కొంటాడు.మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్-1 అరినా సబలెంకా.. జెలెనా ఒస్టాపెంకోపై 6-4, 6-4తో విజయం సాధించింది. మరోవైపు నాలుగు గ్రాండ్ స్లామ్‌ల విజేత నవోమి ఒసాకా 6-1, 6-3తో డారియా కసట్కినాను ఓడించి కెరీర్‌లో తొలిసారి వింబుల్డన్ నాలుగో రౌండ్‌కు చేరుకుంది. తదుపరి రౌండ్‌లో సబలెంకా-ఒసాకా మధ్య హోరాహోరీ పోరు జరగనుంది. అమెరికా స్టార్ కోకో గాఫ్ కూడా మూడో రౌండ్‌లో క్లేర్ లియూను 6-3, 6-7 (5), 6-2తో ఓడించి నాలుగో రౌండ్‌కు అర్హత సాధించింది. అలాగే జెసికా పెగులా, కరోలినా ముచోవా, గత ఏడాది ఛాంపియన్ బార్బోరా క్రెజికోవా కూడా తదుపరి దశకు చేరుకున్నారు.



# సినిమా

## ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబో..

### సుబ్రమణ్యస్వామిపై నాగవంశీ వ్యాఖ్యలపై దుమారం






యంగ్ టైగర్ ఎన్టీఆర్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ప్రకటించిన సరికొత్త మైథలాజికల్ చిత్రం అప్పుడే సోషల్ మీడియాలో ఒక పెద్ద వివాదానికి కేంద్రబిందువుగా మారింది. సుబ్రహ్మణ్య స్వామి నేపథ్యంతో రాబోతున్న ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ భారీ అంచనాలను పెంచినప్పటికీ, నిర్మాత సూర్యదేవర నాగవంశీ సోషల్ మీడియాలో పెట్టిన ఒక క్యాప్షన్ తమిళ నెటిజన్లకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. మురుగన్‌ను ఉద్దేశించి ఆయన ఉత్తరాదిన జన్మించి, హృదయభూమిలో రూపుదిద్దుకుని, దక్షిణాదిన పూజలందుకుంటున్నాడు అని పోస్ట్ చేయడమే ఈ వివాదానికి ప్రధాన కారణమైంది. తమిళ సంస్కృతి, ప్రాచీన సంగం సాహిత్యం ప్రకారం మురుగన్‌ను తమిళుల దేవుడు అని పిలుస్తారు కాబట్టి, ఆయనను ఉత్తరాదిన జన్మించాడని అనడంపై తమిళ సినీ ప్రియులు తీవ్రంగా మండిపడుతున్నారు. అంతేకాకుండా, అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తమిళానికి బదులు సంస్కృత శ్లోకాన్ని ఉపయోగించడంపై కూడా వారు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ సినిమాను బాయ్‌కాట్ చేయాలంటూ ఎక్స్ లో ట్రోల్స్ చేస్తున్నారు. అయితే మరోవైపు, పురాణాల ప్రకారం శివపార్వతుల కుమారుడైన కార్తికేయుడు హిమాలయాల్లో జన్మించాడని, దేవుడిని ఒక ప్రాంతానికే పరిమితం చేయలేమని మరికొందరు నెటిజన్లు నాగవంశీ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. ఈ సున్నితమైన భక్తిరస సబ్జెక్ట్‌ను సాంస్కృతిక విలువలకు భంగం కలగకుండా ఎంతో జాగ్రత్తగా తెరకెక్కించాలని పలువురు మేకర్స్‌ను కోరుతుండగా, కేవలం ఒక్క పోస్టర్‌ను చూసి సినిమాను జడ్జ్ చేయవద్దని ఎన్టీఆర్ అభిమానులు మద్దతుగా నిలుస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్ర వివాదంపై హారిక అండ్ హాసిని క్రియేషన్స్ టీమ్ ఇంకా ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వనప్పటికీ, ఈ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న క్రేజ్ మరియు అంచనాలు మాత్రం దేశవ్యాప్తంగా రోజురోజుకూ రెట్టింపవుతున్నాయి.

## అల్లరి నరేశ్..మళ్లీ కామెడీ ట్రాక్

### కొత్త మూవీ రంభ ఊర్వశి మేనక ఫస్ట్ లుక్ విడుదల



కామెడీ కింగ్ అల్లరి నరేష్ మంగళవారం తన పుట్టినరోజును జరుపుకున్నారు. అయితే ఈ ప్రత్యేకమైన సందర్భాన్ని పురస్కరించుకుని తన అభిమానులకు ఆయన ఒక అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు. తన కెరీర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 65వ సినిమా టైటిల్‌ను, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా ప్రకటిస్తూనే, సినిమా విడుదల తేదీని కూడా మేకర్స్ ఖరారు చేశారు. ఈ చిత్రానికి 'రంభ ఊర్వశి మేనక' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ సరికొత్త సోషియో ఫాంటసీ కామెడీ ఎంటర్‌టైనర్‌ను సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం స్పష్టం చేసింది. ఈ చిత్రానికి చంద్ర మోహన్ చింతడ దర్శకత్వం వహిస్తుండగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ కలయికలో వస్తున్న మొదటి ప్రాజెక్ట్ ఇదే కావడం విశేషం. 'యముడికి మొగుడు' సినిమా తర్వాత దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం అల్లరి నరేష్ మళ్లీ ఒక ఫాంటసీ జానర్ వైపు అడుగులు వేస్తుండటంతో ఈ సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ విషయానికి వస్తే, ఇది నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఆకాశంలో మేఘాల మధ్య దేవలోకానికి వెళ్లే మెట్లపై అల్లరి నరేష్ ఎంతో స్టైలిష్‌గా కూర్చుని ఉండటం, ఆయన చేతిలో రంభ, ఊర్వశి, మేనకల పేర్లు రాసి ఉన్న ఒక పురాతన శాసనం పట్టుకుని ఉండటం పోస్టర్‌లో కనిపిస్తోంది. అలాగే ఆయన చుట్టూ మేఘాలలో అప్సరసలు విహరిస్తున్న దృశ్యం ఫాంటసీ ఎలిమెంట్స్‌ను అద్భుతంగా ఎలివేట్ చేస్తోంది. రంగురంగుల గ్రాఫిక్స్‌తో, వైవిధ్యమైన డిజైన్‌తో ఉన్న ఈ పోస్టర్ చూస్తుంటే.. ఇంద్రలోకానికి, భూలోకానికి మధ్య జరిగే ఒక మాయాజాలం, అందులో నుంచి పుట్టే కడుపుబ్బ నవ్వించే కామెడీ, ఊహించని ట్విస్టులతో ఈ సినిమా సాగనుందని స్పష్టమవుతోంది. ఈ భారీ విజువల్ కామెడీ డ్రామాలో వెన్నెల కిషోర్, నరేష్ వికె, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా, ఛోటా కె ప్రసాద్ ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.



## అజయ్ దేవగణ్ చౌహాన్ సినిమా టీజర్ విడుదల

### చిత్రంలో సంభాషణలపై క్షత్రియుల అభ్యంతరం

బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు నీరజ్ యాదవ్ తెరకెక్కిస్తున్న 'చౌహాన్' సినిమా టీజర్ విడుదలైన కొన్ని రోజుల్లోనే తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాపై క్షత్రియ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక బహిరంగ లేఖను విడుదల చేసింది. ముఖ్యంగా ఈ చిత్ర టీజర్‌లో అజయ్ దేవ్‌గణ్ పలికిన 'పఠానులకు చెప్పండి, చౌహాన్ వస్తున్నాడు' అనే వివాదాస్పద డైలాగ్ సోషల్ మీడియా వేదికగా పెను దుమారాన్ని రేపుతోంది. కాశ్మీర్ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో పెల్లెట్ గన్‌ల వాడకంపై ఉన్న సంభాషణలు, మతపరమైన అంశాలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని నెటిజన్లతో పాటు నటి స్వరా భాస్కర్ వంటి పలువురు ప్రముఖులు సైతం ఇప్పటికే విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే తాజాగా క్షత్రియ పరిషత్ ఈ చిత్రంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక సుదీర్ఘ బహిరంగ లేఖను విడుదల చేయడం సినిమా పరిశ్రమలో మరియు రాజకీయ వర్గాలలో తీవ్ర సంచలనంగా మారింది. క్షత్రియ పరిషత్ తమ ప్రకటనలో ఈ చిత్రాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. ప్రస్తుత సమాజంలో స్వార్థపూరిత రాజకీయ లబ్ది కోసం, ఓట్ల వేట కోసం చౌహాన్ వంశం పేరును మరియు రాజ్‌పుత్ సమాజ అస్తిత్వాన్ని వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడింది. రాజ్‌పుత్ చరిత్ర అనేది ఎన్నికల ప్రచారాలకు లేదా బాధ్యతారహితమైన మీడియా సంచలనాలకు వాడుకునే రాజకీయ వస్తువు కాదని వారు స్పష్టం చేశారు. చిత్ర నిర్మాతలు కేవలం వివాదాలు సృష్టించి లాభపడాలనే ఉద్దేశంతోనే ఇలాంటి సున్నితమైన అంశాలను తెరపైకి తెస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.





## నాగబంధంలో అద్భుతమైన పాత్ర నాది

### నటి నభా నటేశ్ ఆసక్తిక విషయాలు వెల్లడి




నేను నటించిన ఓ అరుదైన సినిమా 'నాగబంధం'. ఇందులో పార్వతి అనే వేద విద్యార్థిని పాత్రలో నేను కనిపిస్తా. తన కుటుంబం కోసం, ప్రేమ కోసం ఎంతవరకైనా పోరాడే ఆ పాత్ర కథకు కీలకం. ప్రేక్షకుల్ని ఆశ్చర్యానికి గురిచేసే ఆ పాత్ర చుట్టూనే కథ తిరుగుతుంది. ఇలాంటి పాత్రలు మళ్లీ మళ్లీ చేయాలనుకున్నా వచ్చేవి కాదు. దర్శకుడు అభిషేక్ నామా ఈ కథ చెప్పిన తీరు, ఆయన విజన్ వినగానే నేను ఇందులో భాగం కావాలని నిర్ణయించుకున్నా. ఈ సినిమాని థియేటర్లలో చూసేందుకు ప్రేక్షకుల్లాగే నేనూ ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నానని నటి నభా నటేశ్ అన్నారు. ప్రేక్షకులు చూసి ఆశ్చర్యపోయేలా, నటిగా నేనెంతో గర్వపడేలా చేసే పాత్రనే 'నాగబంధం'లో చేశానని కథానాయిక నభానటేశ్ తెలిపారు. 'ఇస్మార్ట్ శంకర్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఈమె అవకాశాల్ని సొంతం చేసుకుంటూ తెరపై మెరుస్తోంది. ఇటీవల 'నాగబంధం'లో ఓ కథానాయికగా నటించింది. విరాట్‌కర్ణ కథానాయకుడిగా... అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 3న ప్రేక్షకుల ముందుకొస్తోంది. తాను పోషించిన పార్వతి పాత్ర కోసం సిద్ధం కావడానికి రోజూ రెండు గంటలు సమయం పట్టేది. ప్రతి కాస్ట్యూమ్ విషయంలో ఎంతో జాగ్రత్త తీసుకోవల్సి వచ్చేది. నమోరే... పాటతోపాటు మరో జానపద గీతం కూడా చేశా. ఈ రెండు పాటలు విజువల్‌గా చాలా ఘనంగా ఉంటాయి. ఐదువేల మంది డ్యాన్సర్లతో నమోరే.. పాటని తెరకెక్కించిన విధానం, తెరపైన ఆ పాట సాగే విధానం చూసి అందరూ ఆశ్చర్యపోతారు. అలాంటి పాటలో నటించడం ఓ నటిగా నాకూ చాలా కొత్త అనుభవం.

Printed by Published by **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH** on behalf of **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH**, Printed at and Published at 1-7-750/1-3, F 103 and 102, ST. PIOUS SCHOOL ROAD, Sruthi Sadan Apts, Ramnagar, Hyderabad-500020, Telangana. Editor **RAGHURAMA RAJU KALIDINDI.** PRGI NUMBER TGTEL/25/A3603, CELL : 9849379430, MAIL ID: kingdailynewspaper@gmail.com